



సడలని పోరు

అంగన్‌వాడీల సమ్మె కొనసాగుతోంది. ఆత్మకూరులో ప్రభుత్వం ఇచ్చిన నోటీసులను చూపుతూ ఆందోళన వ్యక్తం చేశారు.

• టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు ఘన నివాళి

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావునుకు జిల్లాలోని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘననివాళులర్పించారు. ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా గురువారం రామారావు చిత్రపటానికి, విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. చాలాచోట్ల ఆసుపత్రులలో పండ్లు, బ్రెడ్లు, కాలనీల్లో అన్నదానాలు, వస్త్రాల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టారు. తెలుగు జాతి గౌరవం కోసం ఎన్టీఆర్ చేసిన కృషిని ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు గుర్తు చేసుకున్నారు.

- ఆంధ్రజ్యోతి బృందం




నెల్లూరు : టీడీపీ జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నారాయణ, అజీజ్, కోటంరెడ్డి తదితరులు

• అన్నా స్మరామి!



గుడ్లూరు : ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు



మట్టి రోడ్డుగా మారిన సిరిపురం తారు రోడ్డు

ఊరెక్కడ బాగుపడిందన్నా..!?

ప్రకటనల హోరు.. వసతులు లేక పల్లెల బేజారు

ఐదేళ్ల క్రితం వేసిన రోడ్లే దిక్కు

జగనన్న పాలనలో పల్లె బాధలు అన్నీ ఇన్నీ కావు!

ఆంధ్రజ్యోతి పరిశీలన

'ప్రతి పల్లెలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రం, పాల సేకరణ కేంద్రం, డిజిటల్ లైబ్రరీ, హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం, నాడు- నేడు పథకం కింద స్కూలు బాగు చేశాం.' ఇలా జగన్ హయాంలో 'ఊరు మారింది.' అంటూ ప్రభుత్వం ఊదరగొడుతోంది. ఐదేళ్ల జగన్ పాలనలో ఊరు మారిపోయిందంటూ ఇటీవల ప్రభుత్వ పెద్దన్న సొంత పత్రికలో గొప్పలు చెప్పుకుంది. ఈ అందమైన ప్రకటన చూసిన పట్టణవాసులు ఔరా..!! ఐదేళ్ల కాలంలో పల్లెలు ఇంతగా బాగుపడ్డాయా!? అని ఆశ్చర్యపోయారు. అయితే పల్లెల్లో పర్యటిస్తే అలాంటి దృశ్యాలు ఏవీ కనిపించడం లేదు. కొన్ని గ్రామాల్లో ప్రకటనలో పేర్కొన్న ఆరు భవనాల నిర్మాణాలు పునాదుల దశను కూడా దాటలేదు. డిజిటల్ లైబ్రరీల ఊసేలేదు. కొన్ని గ్రామాల్లో ఒకటి రెండు కట్టినా, బిల్లులు ఇవ్వలేదని కాంట్రాక్టర్లు నిర్మాణాలు పూర్తయినా వాటి తాళాలు ఇవ్వలేదు. చాలా గ్రామాల్లో స్కూళ్లు బాగుపడలేదు. గుంతల రోడ్లు అలాగే ఉన్నాయి. మురుగు పేరుకుపోయి కాలువలు కంపుకొడుతున్నాయి. పక్కా ఇళ్లు నిర్మించలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే గ్రామానికి అవసరమైన ఏ మౌలిక సదుపాయం కూడా మెరుగుపడలేదు. ఊరు బాగుపడిందా..!? అని తెలుసుకోవడానికి ఆంధ్రజ్యోతి కొన్ని గ్రామాలను సందర్శిస్తే వింత గొలిపే ఎన్నో నిజాలు వెలుగుచూశాయి. పల్లెల అభివృద్ధి ప్రభుత్వ పెద్దన్న సొంత మీడియాలో మాత్రమే కనిపిస్తోందనే జనవాక్యం వినిపిస్తోంది.

- ఆంధ్రజ్యోతి బృందం

పేరుకే 'సిరి'పురం

కావలి : కావలి రూరల్ మండలం సిరిపురం పంచాయతీలో పలు విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఈ పంచాయతీలో 414 గృహాలు, సుమారు 1,700 మంది జనాభా ఉంది. గ్రామ సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలు పూర్తిస్థాయిలో నిర్మాణం జరగలేదు. సచివాయం నిర్మించే కాంట్రాక్టర్లు ఇప్పటికి ఇద్దరు మారారు. చివరకు దానికి శ్లాబులు పోసి వదిలేయడంతో దిష్టిబొమ్మలా మారింది. ఇక విలేజ్ హెల్త్ క్లినిక్ భవనానికి 'ఫినిషింగ్ టచ్' కరువయ్యింది. బిల్లులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ అయిన వైసీపీ నాయకుడే భవనానికి తాళం వేశారు. రైతుభరోసా కేంద్రం మాత్రం వినియోగంలో ఉన్నా, దానికి తాళం వేసి ఉన్నారే కానీ ఎవరూ ఉండటంలేదు. పైగా నిర్మించిన కొన్నాళ్లకే కిటికీల అద్దాలు పగిలి పోయాయి. ఇక గ్రామంలో అభివృద్ధి సంగతికి వస్తే టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన సీసీ రోడ్లు తప్ప ఈ ప్రభుత్వంలో తట్టెడు మట్టి కూడా వేసిన పాపాన పోలేదు. ప్రధాన తారురోడ్డు మట్టి రోడ్డుగా మారిపోయింది. గ్రామంలో ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు ఎక్కువగా ఉంటున్నా పక్కా ఇళ్లు కరువయ్యాయి. ఇక నాడు-నేడు కింద పాత పాఠశాల భవనానికి రంగులు వేశారేకాని కొత్త భవనం ఒక్కటి కూడా నిర్మించలేదు.



ఆత్మకూరు : పునాదులకే పరిమితమైన సచివాలయ కేంద్రం

అభివృద్ధికి దూరంగా 'వాశిలి'

ఆత్మకూరు : మండలంలోని వాశిలి గ్రామంలో 700 కుటుంబాలు ఉండగా, 2,500 మందికి పైబడి జనాభా ఉన్నారు. నాలుగున్నరేళ్లగా అభివృద్ధికి నోచుకున్న దాఖలాలు లేవు. ఎఫ్‌డీఆర్ నిధులతో కట్ట కింద పొలాలకు వెళ్లే రోడ్డు, సచివాలయం నిధులు రూ.20 లక్షలతో పడమటి హరిజనవాడ, తదితర ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు, కాలువలు నిర్మించారు. జల్‌జీవన్ మిషన్ పథకం కింద ఎస్సీ కాలనీలో పైపులైను, ఎస్టీ కాలనీలో ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేశారు. అంతకు మించి అభివృద్ధి లేదు. బస్టాండ్ సెంటర్ నుంచి గ్రామంలోకి వెళ్లే రహదారి మరీ అధ్వానంగా ఉంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు కళావిహీనంగా ఉన్నాయి. ప్రహరీలు లేక ముళ్ల కంచెతో కాలం వెళ్లదీస్తున్నారు. ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం నాడు- నేడు కింద 88.99 లక్షలు మంజూరైనా పనులు మాత్రం సాగడం లేదు. అదనపు తరగతి గదుల నిర్మాణం పునాదుల్లోనే ఉన్నాయి. పాఠశాల భవనానికి కనీసం రంగులు వేసిన దాఖలాలు లేవు. గ్రామ సచివాలయానికి రూ.35 లక్షలు, రైతు భరోసా కేంద్రానికి 21.80 లక్షలు మంజూరైనా పనులు సైతం పునాదులు దాట లేదు. సచివాలయ కేంద్రం అద్దె భవనంలో కొనసాగుతోంది. డిజిటల్ కేంద్రం ఊసే లేదు.

దుస్థితిలో కొండాయపాళెం

ఉదయగిరి రూరల్ : మండలంలోని కొండాయపాళెం పంచాయతీలో ఏడు గ్రామాలు, ఎస్సీ, బీసీ కాలనీలు ఉండగా, 3,175 మంది జనాభా ఉన్నారు. వైసీపీ హయాంలో ఏ గ్రామం అభివృద్ధికి నోచుకొన్న దాఖలాలులేవు. సీసీ రోడ్లు లేవు. గుంతలమయమైన రహదారులు, కాలువలు లేక రోడ్లపై పారుతున్న మురుగుతో ప్రజలు పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు. కాలనీలు, గ్రామాల్లో వెలగని వీధిదీపాలు, ఏపుగా పెరిగిన చిల్లచెట్లతో విషపురుగులు బెడద అధికంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. గానుగపెంటపల్లిలో సచివాలయం, ఆర్‌బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు నిర్మించగా పాల కేంద్రం పునాది దశలో ఉంది. డిజిటల్ లైబ్రరీ ఊసే లేదు. పంచాయతీ పరిధిలోని మాసాయిపేట, దుర్గంపల్లి, కొండాయపాళెంలలో అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. మాసాయిపేటలోని అంగన్‌వాడీ కేంద్రం గేదెలకు ఆసరాగా మారింది. సకాలంలో నిధులు మంజూరు కాకపోవడంతో నాడు-నేడు పథకం కింద స్కూళ్లలో చేపట్టిన పనులు నత్తతో పోటీ పడుతున్నాయి.



గంగిరెడ్డిపల్లిలో రోడ్డుపైనే మురుగు



కావలి : అర్ధంతరంగా ఆగిన సచివాలయ భవన నిర్మాణం



ఉదయగిరి : గుంతలమయంగా మాసాయిపేట రహదారి



ఆత్మకూరు : వాశిలిలో అంగన్‌వాడీ కేంద్రం దుస్థితి

రా.. కదలిరా!

నేడు వెంకటగిరిలో టీడీపీ భారీ సభ • 1.2 లక్షల మంది జనసమీకరణకు కసరత్తు

వెంకటగిరి/తిరుపతి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): టీడీపీ అధినేత చంద్రబాబు శుక్రవారం వెంకటగిరి రానున్నారు. వెంకటగిరిలో రా కదలి రా... పేరిట నిర్వహిస్తున్న భారీ బహిరంగసభలో ఆయన పాల్గొని పార్టీ శ్రేణులను, ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. దీనికోసం శుక్రవారం ఉదయం 9 గంటలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచీ హెలికాప్టర్‌లో బయల్దేరి 10.30 గంటలకు వెంకటగిరి పట్టణం ఆర్టీసీ బస్టాండు ఎదురుగా వున్న విశ్వోదయా గ్రౌండ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచీ రోడ్డు మార్గాన 10.45 గంటలకు అక్కడి ఎస్‌ఆర్‌ఎల్ కన్వెన్షన్ పక్కన ఏర్పాటు చేసిన బహిరంగ సభాస్థలి చేరుకుంటారు. సభలో మధ్యాహ్నం 12.15 గంటల వరకూ పాల్గొంటారు. శ్రేణులను, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు హెలిపాడ్ నుంచీ హెలికాప్టర్‌లో బయల్దేరి కడప జిల్లా కమలాపురం వెళతారు. అక్కడ సాయంత్రం జరిగే బహిరంగసభలో పాల్గొని అక్కడ నుంచీ ఉండవల్లి వెనుదిరుగుతారు.



చంద్రబాబు సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

• 1.2 లక్షల మంది జనసమీకరణ

వెంకటగిరి సభకు 1.20 లక్షల మంది జనాన్ని సమీకరించాలని పార్టీ నేతలు లక్ష్యంగా పెట్టుకున్నారు. వాస్తవానికి ఈనెల 9వ తేదీననే వెంకటగిరిలో చంద్రబాబు బహిరంగసభ నిర్వహించాల్సి వుండింది. అయితే కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు అదే తేదీన విజయవాడకు రావడంతో బహిరంగసభ వాయిదా పడింది. హఠాత్తుగా ఆయన పర్యటన వాయిదా పడడంతో పార్టీ నేతలు, శ్రేణులు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. అయితే ఎక్కువ వ్యవధి తీసుకోకుండా అధినేత పర్యటన పది రోజుల్లోనే ఖరారుకావడంతో రెట్టించిన ఉత్సాహంతో పార్టీ నేతలు, శ్రేణులు తిరిగి ఏర్పాట్లకు దిగారు. ఇతర జిల్లాలకు దీటుగా వెంకటగిరి సభకు జనసమీకరణ జరపాలని జిల్లా పార్టీ నేతలు నిర్ణయించారు. తిరుపతి, సత్యవేడు, శ్రీకాళహస్తి, సూళ్ళూరుపేట, గూడూరు, వెంకటగిరి, సర్వేపల్లి తదితర ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచీ భారీగా జనాన్ని సమీకరించాలని నిశ్చయించారు. వెంకటగిరి సెగ్మెంట్ నుంచీ గరిష్టంగా 40 వేల నుంచీ 50 వేల మందిని, మిగిలిన సెగ్మెంట్ల నుంచీ 15 వేల మంది చొప్పున తీసుకురావాలని లక్ష్యం నిర్దేశించుకున్నారు.

• ఉదయం 9 గంటలకే చేరుకోవాలి!

చంద్రబాబు పర్యటన, బహిరంగసభలకు హాజరయ్యే పార్టీ శ్రేణులు, ప్రజలు శుక్రవారం ఉదయం 9 గంటలకే వెంకటగిరి పట్టణం చేరుకోవాలని తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. పార్టీ అధినేత చంద్రబాబు పర్యటన నిర్ణీత సమయం కంటే గంట ముందుగా ప్రారంభమవుతుందని ఆయన గురువారం రాత్రి చెప్పారు. దీన్ని దృష్టిలో వుంచుకుని జిల్లావ్యాప్తంగా వెంకటగిరి తరలి రానున్న పార్టీ శ్రేణులు, ప్రజలు ఉదయం 9 గంటలకే సభాస్థలికి చేరుకోవాలని కోరారు.

ఎన్నికల సందడి!

- ఉద్యోగుల్లో బదిలీల హడావిడి
- 23 నుంచి ప్రక్రియ ఆరంభం
- ఇప్పటికే అన్ని శాఖల్లో జాబితా సిద్ధం
- ఇంటింటా తిరుగుతున్న రాజకీయ నాయకులు
- అనుచరగణంతో ప్రచారాల జోరు

నెల్లూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : ఒకవైపు వీధి వీధిన రాజకీయ పార్టీల నాయకుల పర్యటనలు. మరోవైపు జిల్లా సరిహద్దులు దాటి వెళ్లడానికి సన్నద్ధం అవుతున్న ఉద్యోగులు. ఇలా జిల్లాలో ఎన్నికల సందడి అప్పుడే మొదలయ్యింది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా రాజకీయ పార్టీల నాయకులు గడప గడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఆయా పార్టీల అధినేతలు అభ్యర్థుల పేర్లు అధికారికంగా ప్రకటించకున్నా, సిటింగ్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, కొత్తగా టికెట్టు ఆశిస్తున్న నాయకులు టికెట్ల కోసం ప్రయత్నిస్తూనే ప్రచారాన్ని మొదలు పెట్టేశారు. నాయకులు, వారి అనుచర గణాలతో ఊరూరా తిరుగుతూ ప్రజలను కలుస్తున్నారు. ప్రధాన పార్టీల నాయకులు ఒకరి తర్వాత ఒకరు గ్రామాల్లో, పట్టణాల్లో పర్యటిస్తుండటంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. నాయకుల ప్రచార హోరుతో ప్రజలు సైతం ఎన్నికల మూడ్‌లోకి వెళ్లిపోయారు.

• ఇక ఉద్యోగుల వంతు

వారం రోజుల్లో జిల్లాను వీడే ఉద్యోగులు, కొత్తగా వచ్చే ఉద్యోగులతో సందడిగా మారనుంది. 22వ తేదీన ఓటర్ల జాబితా ఫైనల్ పబ్లికేషన్ ఉంది. ఆ మరుసటి రోజు నుంచి జిల్లాలో ఎన్నికల బదిలీల జాతర జరగనుంది. ఎన్నికల విధులతో సంబంధం ఉన్న అన్ని శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పక్క జిల్లాలకు బదిలీ కానున్నారు. ప్రధానంగా తహసీల్దార్లు, ఎంపీడీవోలు మరికొందరికి స్థానచలనం ఉంటుంది. పోలీస్ శాఖలో ఎస్‌ఐ స్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు జిల్లాను వీడనున్నారు. అలాగే సొంత జిల్లాకు చెందిన జిల్లాస్థాయి అధికారులు కూడా బదిలీ కానున్నారు. ఈ మేరకు బదిలీ అయ్యే ఉద్యోగ వర్గాల జాబితా సిద్ధం అయ్యింది. ఈ నెల 23వ తేది నుంచి బదిలీల ప్రక్రియ ప్రారంభమై 31వ తేదీలోపు పూర్తి కానుంది.

నేటి నుంచి కులగణన!

- సర్వేలో పాల్గొననున్న వలంటీర్లు, సచివాలయ సిబ్బంది
- పది రోజులపాటు నిర్వహణ

నెల్లూరు (హరనాథపురం), జనవరి 18 : కులాల వారీ జనాభా, వారి ప్రస్తుత, సామాజిక, విద్య, ఆర్థిక పురోభివృద్ధిని తెలుసుకునేందుకు శుక్రవారం నుంచి జిల్లాలో కులగణన సర్వే జరగనుంది. వాస్తవానికి గతేడాది నవంబరు 27వ తేదీనే ఈ సర్వే జరగాల్సి ఉన్నా వాయిదా పడింది. అయితే, శుక్రవారం నుంచి పది రోజులపాటు జరిగే ఈ సర్వేలో వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొననున్నారు. ప్రజలు వీరికి ఎలాంటి కులధ్రువీకరణ పత్రాలు, చిరునామా కార్డు వంటివి చూపించాల్సిన అవసరం లేదు. సర్వేలో ఎనిమిదేళ్ల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలు మినహా కుటుంబసభ్యులందరికీ ఈకేవైసీ తప్పనిసరిగా ఉంటుంది. కుటుంబ సభ్యుడు మరణించినట్లు గుర్తిస్తే ఆ సభ్యులలో ఒకరికి ఈకేవైసీ తప్పనిసరిగా తీసుకొంటారు. ఇంట్లో వారు చెప్పే సమచారాన్ని మాత్రమే వలంటీర్లు నమోదు చేసుకోవాలి. ఈ కులగణనకు సంక్షేమ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని అధికారులు ప్రకటించినా కులగణనలో అడిగే ప్రశ్నలన్నింటికీ సమాధానం చెబితే తాము లబ్ధిపొందుతున్న పథకాలకు ఏమైనా ఇబ్బందులు ఏర్పడుతాయేమోనని కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



• సర్వే ఇలా..

కులగణన సర్వేను పక్కాగా చేపట్టడానికి జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసుకుంది. సర్వే చేస్తున్న సమయంలో కుటుంబంలోని సభ్యులు అందుబాటులో లేకపోతే వారి కోసం ఒక ప్రత్యేక అవకాశాన్ని కల్పించారు. ఐదు రోజుల్లోపు వారు సచివాలయానికి వచ్చి వివరాలు సమర్పించుకోవచ్చు. ఈ అవకాశం ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఉంటుంది. ప్రతి ఇంటి సర్వే ముగింపులో వలంటీరు, సచివాలయ ఉద్యోగి ఈకేవైసీ తప్పనిసరిగా వేయాలి. ఈ కులగణనకు నోడల్ అధికారికి జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ వ్యవహరిస్తుండగా, మండల, సచివాలయాల స్థాయిలో ప్రత్యేకాధికారులను ఇప్పటికే నియమించారు.



నెల్లూరు ప్రధాన బస్టాండులో వేచి ఉన్న ప్రయాణికులు

ప్రయాణికులను విస్మరించి.. ప్రభుత్వ సేవలో తరించి!

- విజయవాడకు 300లకుపైగా బస్సులు!
- పండుగ ముగించుకుని తిరుగు ప్రయాణంలో అవస్థలు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) జనవరి 18 : బంధుమిత్రులతో సంక్రాంతి పండుగను ఉత్సాహంగా జరుపుకుని తిరుగు ప్రయాణమైన ప్రజలకు కష్టాలు వెంటాడుతున్నాయి. బస్టాండ్లలో గంటల తరబడి వేచి ఉన్నా బస్సులు రాకపోవడంతో పిల్లలతో కలిసి అవస్థలు పడుతున్నారు. ఓపిక నశించి విచారణ కేంద్రంలో సిబ్బందిని ప్రశ్నిస్తున్నా 'వస్తాయి.. వచ్చేస్తాయి...' అనే సమాధానం తప్ప మరేం చెప్పడం లేదు. విజయవాడలో శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ జరగనుంది. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమానికి ప్రజలను తరలించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రీజియన్లలోని ఆర్టీసీ బస్సులను పంపాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అధికారులకు అందాయి. ఈ మేరకు నెల్లూరు రీజియన్ నుంచి వందల సంఖ్యలో ఆర్టీసీ బస్సులను గురువారం విజయవాడకు పంపారు. రీజియన్‌లోని ఏడు డిపోల పరిధిలో 630లకుపైగా ఆర్టీసీ బస్సులు ఉండగా, వాటిలో 112 బస్సులు విజయవాడకు పంపినట్లు ప్రజారవాణాశాఖ అధికారి పీవీ.శేషయ్య తెలిపారు. కాగా, నెల్లూరు-1, 2 డిపోల నుంచే 80లకుపైగా బస్సులు విజయవాడకు వెళ్లాయని, రీజియన్ వ్యాప్తంగా 300లకుపైగా బస్సులను పంపి ఉంటారని కొందరు ఆర్టీసీ అధికారులు తెలుపుతున్నారు. కాగా, బస్సుల రద్దు విషయం అధికారులు ముందుగా సమాచారం ఇచ్చి ఉంటే తమ ప్రయాణాలు రద్దు చేసుకోవడమో.. లేదా ప్రత్యామ్నాయం చూసుకోవడమో చేసేవారమంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు.

సీఎంను కలిసిన కందుకూరు ఎమ్మెల్యే

- మంచి నిర్ణయం తీసుకుంటా.. : జగన్
- ఏ నిర్ణయం తీసుకున్నా సమ్మతమే : మహీధరరెడ్డి

కందుకూరు, జనవరి 18: కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి గురువారం సాయంత్రం సీఎం జగన్‌ను కలిశారు. వైసీపీ అధిష్ఠానం పిలుపుతో మధ్యాహ్నం నుంచి బయలుదేరి వెళ్లిన మహీధరరెడ్డి సాయంత్రం సీఎంతో భేటీ అయ్యారు. అంతకుముందు కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌ను పిలిపించి "మీకు ఈ విడత కనిగిరి టిక్కెట్ ఇవ్వలేను, కందుకూరు వెళ్తానంటే ఓకే చేస్తా'నని జగన్ చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే బుర్రా 'ఇస్తే కనిగిరి ఇవ్వండి లేకుంటే లేదు.. నేను కందుకూరు వెళ్లలే'నని స్పష్టంగా చెప్పినట్లు తెలిసింది. బుర్రా వెళ్లిపోయాక ఎమ్మెల్యే మహీధరరెడ్డితో భేటీ అయిన జగన్ సూటిగా ఏమీ చెప్పనప్పటికీ సానుకూలంగా మాట్లాడినట్లు సమాచారం. 'కందుకూరులో అంతా ఓకే కదా.. మనవాళ్లంతా సిద్ధంగానే ఉన్నారా!? అక్కడ మంచి నిర్ణయం తీసుకుంటా. అభ్యర్థిని ఖరారుచేసేటప్పుడు మీతో మాట్లాడాకే చెస్తా'నని మహీధరరెడ్డితో చెప్పినట్లు తెలిసింది. ఈ సందర్భంగా అభ్యర్థుల ఎంపికలో పార్టీ అనుసరిస్తున్న వ్యూహాలపై మీ అభిప్రాయం ఏమిటని జగన్ మహీధరరెడ్డిని అడిగినట్లు సమాచారం. దానికి పెద్దగా స్పందించని మహీధరరెడ్డి 'కందుకూరు విషయంలో అంతా బాగానే ఉంది.. మీరు ఏ నిర్ణయం తీసుకున్నా నాకు ఓకే' అని సీఎంతో చెప్పి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఇటీవల చంద్రబాబు, లోకేష్, పవన్‌కళ్యాణ్‌లను విమర్శించాలని మహీధరరెడ్డికి పార్టీ షరతు పెట్టడం అందుకు ఆయన ససేమిరా అనటంతో కందుకూరులో బీసీ అభ్యర్థిని బరిలోకి దించబోతున్నట్లు పలుపేర్లు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఎంపీగా పోటీచేయనున్న వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి కందుకూరులో మహీధరరెడ్డికే టిక్కెట్ ఇవ్వాలని పట్టుబడుతుండటమే గాక మరికొందరు ముఖ్య నేతలు కూడా అయిష్టత వ్యక్తం చేసినట్లు తెలిసింది.వ దీంతో మహీధరరెడ్డిని పిలిపించిన జగన్ మార్పు సంకేతాలు ఇవ్వకుండా మంచి నిర్ణయం తీసుకుంటానని మాట్లాడారని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే మంచి నిర్ణయం అంటే ఏమిటన్న విషయంలో రకరకాల విశ్లేషణలు జరుగుతున్నాయి.

త్వరగా బీఎల్వోలను నియమించుకోండి : కలెక్టర్

నెల్లూరు (వ్యవసాయం) : ఎన్నికల్లో పాల్గొనే రాజకీయ పక్షాలు బూత్ లెవల్ ఏజెంట్లను (బీఎల్ఏ) త్వరగా నియమించుకోవాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ ఆయా పార్టీల ప్రతినిధులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 22న ఓటర్ల తుదిజాబితా ప్రకటిస్తామని, ఫాం 7, 8లను ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు, ఫాం 6ను నామినేషన్ల చివరి రోజు వరకు ప్రాసెస్ చేయడం జరుగుతుందని చెప్పారు. 17వ తేదీ నాటికి జిల్లాలో 19, 07,908 మంది ఓటర్లు ఉండగా 9,34,631 మంది పురుషులు, 9,73,063 మంది మహిళలు, ఇతరులు 214 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. జిల్లాలో ఉన్న 2,317 పోలింగ్ స్టేషన్లకు 2,317 మంది బీఎల్వోలను, 232 మంది సూపర్వైజర్లను నియమించి నట్లు చెప్పారు.ఈ సమావేశంలో వైసీపీ నుంచి మురళీధర్రెడ్డి, టీడీపీ నుంచి సురేంద్రబాబు, రసూల్, బీజేపీ నుంచి బి.శ్రీనివాసులు, రాజేష్, బీఎస్పీ నుంచి శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

ఆగని గ్రావెల్ అక్రమ తరలింపు

సంగం, జనవరి 18: మండల కేంద్రానికి కూత వేటు దూరంలో 252 సర్వే నెంబరులో తిరుమనతిప్ప గ్రావెల్ మాఫియాకు కల్పతరువుగా మారింది. ఎక్కడ గ్రావెల్ అవసరమైనా గ్రావెల్ మాఫియా తిరుమనతిప్పలో వాలిపోతున్నారు. రాత్రి పొద్దుపోయిన తరువాత గుట్టుచప్పుడు కాకుండా ఎక్స్‌కవేటర్లతో తవ్వి ట్రాక్టర్ల లోడ్ దూరాన్ని బట్టి రూ. 1500 నుంచి రూ. 2000కు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.


అక్రమంగా గ్రావెల్ తరలింపుతో తిరుమనతిప్పలో ఏర్పడిన గుంతలు

● అనుమతి లేకుండా తరలింపు

గ్రావెల్ తరలింపునకు ముందుగా రెవెన్యూ అధికారుల నుంచి ఎన్‌ఓసీ పొందాలి. అనంతరం క్యూబిక్ మీటర్ లెక్కన మైనింగ్‌కు సెస్ చెల్లించి అనుమతి పొందాలి. ఈ తతంగమంతా లేకుండా మాఫియా రాత్రివేళల్లో యంత్రాలతో ఇష్టారాజ్యంగా తరలిస్తున్నారు. కాగా, ఇష్టారాజ్యంగా ఎక్స్‌కవేటర్‌తో గ్రావెల్, తెల్లరాయి తరలిస్తున్నా రెవెన్యూ, మైనింగ్, పోలీస్ యంత్రాంగం చోద్యం చూస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రావెల్ తరలింపుతో ప్రభుత్వ ఆదాయనికి గండి పడుతోందని, ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి తిరుమనతిప్పలో గ్రావెల్ తరలింపును అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

● నలుగురికి గాయాలు ● బాధితులంతా కడప జిల్లా వాసులు

సంగం, జనవరి 18: కారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకుపోయి నలుగురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల పరిధిలోని ముంబాయి జాతీయ రహదారిపై బీరాపేరు బ్రిడ్జి సమీపంలో గురువారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. కడప జిల్లాకు చెందిన ఓ కుటుంబం కారులో నెల్లూరు వైపు వెళ్తుండగా మార్గమధ్యంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి కారు పొలాల్లోకి దూసుకుపోయింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురికి స్వల్ప గాయాలు కాగా, వారిని 108 వాహనంలో ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.


పొలాల్లోకి దూసుకుపోయిన కారు


108 వాహనంలో క్షతగాత్రులు

తండ్రికి తనయ అంత్యక్రియలు

కోవూరు, జనవరి18: స్థానిక మాచర్లవారివీధిలో నివాసముంటున్న సైన్సు టీచరు రాజేంద్రకుమార్ (51) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు కుమారులు లేకపోవడంతో పెద్దకుమార్తె పావని కోవూరులోని శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. మండల పరిధిలోని గుమ్మళ్లదిబ్బ జడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్సు టీచరుగా పనిచేస్తున్న రాజేంద్రకుమార్‌కు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె పావని బెంగళూరు నగరంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నారు. తండ్రి పార్థివదేహానికి నిప్పు పెట్టి కన్నతండ్రి రుణం తీర్చుకున్నారు. తండ్రి అంత్యక్రియల్ని నిర్వహిస్తున్న కుమార్తెను చూసి పలువురు ఆవేదన చెందారు. మృతదేహంతో పలువురు ఉపాధ్యాయులు, బంధుమిత్రులు శ్మశానానికి చేరుకుని పావని బాధను చూసి కన్నీంటి పర్యంతమయ్యారు.


అంత్యక్రియలు నిర్వహిస్తున్న పావని

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

నెల్లూరు(క్రైం), జనవరి 18: భార్యపై అలిగి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన వృద్ధుడు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసుల సమాచారం మేరకు... నెల్లూరులోని వెలగచెట్టు సంఘంలో చిరంజీవి(65), రత్నమ్మ దంపతులు నివసిస్తు న్నారు. వారికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. అనారోగ్యంతో కుమారుడు కొంతకాలం కిందట మృతిచెందాడు. కుమార్తెకు వివాహం అయింది. చిరంజీవి కూడా కొంత కాలంగా అనారోగ్యం తో బాధపడుతున్నాడు. భార్య రత్నమ్మ ఖమ్మం జిల్లాలో కూలి పనులు చేస్తూ భర్తకు ఖర్చుల కోసం నగదు పంపేది. సంక్రాంతి పండుగ సందర్భంగా రత్నమ్మ భర్త వద్దకు వచ్చింది. పండుగ అనంతరం ఖమ్మం వెళతానని చెప్పడంతో భర్త నిరాకరించాడు. ఇక్కడే పనులు చేసుకుంటూ తనతో కలిసి ఉండాలని కోరాడు. అందుకు భార్య నిరాకరించడంతో చిరంజీవి పురుగుల మందు తాగాడు. దీంతో అతనిని భార్య ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించింది. అక్కడి నుంచి జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. భార్య రత్నమ్మ ఫిర్యాదుతో బాలాజీనగర్ పోలీసులు మృతదేహాన్ని మార్చురీకి తరలించి కేసు నమోదు చేశారు.

మద్యం మత్తులో కత్తితో దాడి : ఒకరికి తీవ్ర గాయాలు

అనంతసాగరం, జనవరి 18: అనంతసాగరం బస్టాండ్ సెంటర్‌లో గురువారం మద్యం మత్తులో జరిగిన గొడవలో కత్తితో దాడిచేయగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బుచ్చి మండలం జెండాదిబ్బకు చెందిన కటారి శ్రీనివాసులు, అతని బావమర్ది దొడ్ల పెంచలయ్య కుటుంబ సభ్యులతో కలిసి ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరుకుంటూ నాలుగు రోజుల క్రితం అనంతసాగరంకు చేరుకొన్నారు. ఈ క్రమంలో గురువారం మద్యం సేవించిన వారి మధ్య ఘర్షణ జరిగింది. దొడ్ల పెంచలయ్య శ్రీనివాసులపై కత్తితో దాడి చేయగా అతనికి తీవ్ర గాయాల య్యాయి. స్థానికులు గుర్తించి పీహెచ్‌సీకి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో 108 వాహనంలో ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మస్తాన్ తెలిపారు.


గాయపడిన శ్రీనివాసులు

ఈజీ మనీ కోసం గంజాయి వ్యాపారం

● ఒడిశాలో కొనుగోలు నెల్లూరులో విక్రయం

● నలుగురు స్నేహితుల అరెస్ట్

నెల్లూరు(క్రైం) : గంజాయికి బానిసైన ఓ వ్యక్తి గంజాయి విక్రయాలు జరిపితే ఈజీగా డబ్బు సంపాదించవచ్చని భావించాడు. ఆ విషయాన్ని స్నేహితులకు చెప్పి వారితో కలిసి వ్యాపారాన్ని ప్రారంభించాడు. బుధవారం రాత్రి కారులో గంజాయిని తరలిస్తుండగా సెబ్ అధికారులు వారిని అరెస్ట్ చేశారు. నిందితుల వివరాలను నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో ఏఎస్పీ, సెబ్ ఇన్‌చార్జి సీహెచ్ సౌజన్య గురువారం విలేకర్లకు వెల్లడించారు. నెల్లూరులోని వైఎస్ఆర్ నగర్‌కు చెందిన ఎస్ హేమంత్ నగరంలోని ఏసీ కూరగాయల మార్కెట్‌లో కూరగాయలు విక్రయిస్తుంటాడు. ఆయన గంజాయికి బానిసై నిత్యం గంజాయి సేవిస్తుండేవాడు. నగరంలో ఉన్న తనలాంటి వారికి గంజాయి అమ్మితే బాగా సంపాదించ వచ్చని నిర్ణయించుకున్నాడు. ఇదే విషయాన్ని తన స్నేహితులైన ప్రగతినగర్ ఐదోవీధికి చెందిన షేక్ రఫీ అలియాస్ గాంధీ, కొత్తూరు శ్రామిక్ నగర్‌కు చెందిన ఐ రామరాజా, బుజబుజనెల్లూరు నాగమ్మకాలనీకి చెందిన ఏ మదన్‌మోహన్‌కు తెలియజేశాడు. అందుకు వారు సై అన్నారు. దీంతో ఒడిశా రాష్ట్రం జోలాపుట్టులో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి నెల్లూరుకు తీసుకువచ్చి అధిక ధరకు విక్రయించేవారు. ఈ క్రమంలో గతేడాది వేదాయపాళెం పోలీసులు హేమంత్, రామరాజాను అరెస్ట్ చేసి జైలుకు పంపారు. తిరిగి వచ్చాక కూడా వారి తీరు మారలేదు. ఇదిలా ఉండగా సెబ్ పోలీసు బృందం, నెల్లూరు-1 ఇన్‌స్పెక్టర్లు హుస్సేన్, కేపీ కిశోర్ వారి సిబ్బందితో బుధవారం అయ్యప్ప గుడి వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో హేమంత్ తన స్నేహితులతో కలిసి కారులో గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 19.05 కేజీల గంజాయి, నాలుగు సెల్‌ఫోన్లు, అక్రమ రవాణాకు వినియోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సేవించడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని, ఈ తరహా నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఏఎస్పీ హెచ్చరించారు. మీడియా సమావేశంలో సెబ్ ఈఎస్ రవికుమార్, ఏఈఎస్ కృష్ణకిషోర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.


స్వాధీనం చేసుకున్న గంజాయిని పరిశీలిస్తున్న ఏఎస్పీ సౌజన్య

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	113
లేయర్ లైవ్	85
స్కిన్ చికెన్	206
స్కిన్‌లెస్	230
లేయర్	145

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)


ఒక గ్రాము ధర	రూ. 5907
వెండి కిలో ధర	రూ. 72,900
వెండి ఒక గ్రాము	రూ. 74.90

పేదల బాంధవుడు ఎన్టీఆర్

● సంక్షేమ పథకాలకు ఆద్యుడు నందమూరి

● కొనియాడిన టీడీపీ నేతలు

● జిల్లావ్యాప్తంగా ఎన్టీఆర్‌కు ఘన నివాళులు


నెల్లూరులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రులు సోమిరెడ్డి, నారాయణ

నెల్లూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పేదల బాంధవుడు నందమూరి తారకరామారావు అని టీడీపీ నేతలు కొనియాడారు. సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్ అంటూ గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లావ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎన్టీఆర్ చిత్రపటానికి, విగ్రహాలకు ఘన నివాళులు అర్పించారు. చాలాచోట్ల ఆసుపత్రులలో పండ్లు, బ్రెడ్లు, కాలనీల్లో అన్నదానాలు చేసి తెలుగు జాతి గౌరవం కోసం ఎన్టీఆర్ చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. నెల్లూరులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో, మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డిలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డ, నీరు అన్న నినాదంతో అనేక సంక్షేమ కార్యక్రమాలకు పేదల కోసం తీసుకొచ్చారని చెప్పారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. అజీజ్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో పెనుమార్పులకు శ్రీకారం చుట్టిన దార్శనికుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాగా నర్తకి సెంటర్‌లో అఖిల భారత ఎన్టీఆర్ అభిమానుల సంఘం అధ్యక్షుడు తాళ్లపాక రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నారాయణ, అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తాళ్లపాక అనురాధ, ధర్మవరం సుబ్బారావుతోపాటు పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.


ఇందుకూరుపేటలో అన్నదానం చేస్తున్న దినేష్‌రెడ్డి


దగదర్తిలో దుస్తులు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు


ఉదయగిరి రూరల్ : ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బొల్లినేని రామారావు, చెంచలబాబు తదితరులు

రాజకీయాల్లో భాగమే అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

అల్లూరు, జనవరి 18 : విజయవాడలో శుక్రవారం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహావిష్కరణ చేయడం జగన్మోహన్‌రెడ్డి ఆడుతున్న రాజకీయాల్లో భాగమేనని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లూరు పాతబస్టాండు కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం దళితులు, గిరిజనులతో కలసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత, గిరిజనులకు ఉన్న 27 పథకాలను రద్దుచేసి, నేడు ఉద్యోగాలు, ఉపాధి లేకుండా చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదని విమర్శించారు. 125 అడుగుల పాతాళానికి దళితులను, గిరిజనులను అణగతొక్కి నేడు విగ్రహావిష్కరణ చేయడం సబబు కాదన్నారు. ఈనెల 25న దళితుల ఆధ్వర్యంలో అదే అంబేడ్కర్ విగ్రహం వద్ద సమావేశం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సాధు ప్రసాద్, కాకాని వెంకయ్య, వెంకటేశ్వర్లు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



అల్లూరులో నిరసన తెలుపుతున్న దళితులు, గిరిజనులు

సాగునీటి పంపిణీలో జాగ్రత్త : కలెక్టర్

నెల్లూరు(వ్యవసాయం), జనవరి 18 : సాగునీటి సలహా మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి పంటలకు సాగునీరందించడంలో జాగ్రత్త వహించాలని కలెక్టర్ యం.హరినారాయణన్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు పంటలకు సాగునీటి విడుదల, పంటల సాగు విస్తీర్ణం తదితర అంశాలపై కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఇరిగేషన్ ఇంజనీర్లు, జిల్లా వ్యవసాయశాఖ అధికారులతో ఆయన సమీక్ష జరిపారు. వరినాట్ల సమయం ముగిసిందని, వేసిన పంటలకు నష్టం వాటిల్లకుండా నీటిని వృథా కాకుండా విడుదల చేయాలని ఆదేశించారు. ఇక పంట వేయడాన్ని ప్రోత్సహించవద్దని సూచించారు. ఈ-క్రాప్ నమోదు త్వరగా పూర్తి చేయాలని, రైతులకు అవసరమైన ఎరువులను ఆర్‌బీకేల ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముందుగా పంట వేసిన ప్రాంతాల్లో మార్చి 15 వరకు, ఆలస్యంగా వేసిన ప్రాంతాల్లో ఏప్రిల్ 10వతేదీ వరకు సాగునీరు ఇవ్వాల్సిన అవసరం ఉంటుందని ఇరిగేషన్ అధికారులు వివరించారు. జిల్లాలో దాదాపు 3లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారని కలెక్టర్‌కు తెలిపారు. సోమశిల, కండలేరు, కనిగిరి రిజర్వాయర్లలో నీటి లభ్యత, నీటి వినియోగం తదితర అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు. ఈ సమీక్షలో జేసీ రోణంకి కూర్మనాథ్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, సోమశిల ఎస్ఈ వెంకటరమణారెడ్డి, వ్యవసాయశాఖ జేడీ సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్, పక్కన జేసీ, సబ్ కలెక్టర్

అదనపు ఏజీది అధికార దుర్వినియోగం

● బైజూస్ టెండర్లలో రూ.1,200కోట్ల కుంభకోణం

● స్కిల్ కేసులో రుజువులు చూపలేకపోయారు : టీడీపీ నేత అజీజ్

నెల్లూరు(వ్యవసాయం), జనవరి 18 : అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ప్రజాధనాన్ని జీతంగా తీసుకుంటూ ప్రతిపక్షనేతను దొంగ అంటూ మాట్లాడటం అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ విమర్శించారు. నెల్లూరులో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్‌కు అనుకూలంగా పనిచేయాలనుకుంటే వైసీపీ ప్రచార కార్యదర్శిగా చేరాలని సూచించారు. బైజూస్ టెండర్లకు క్యాబినెట్ ఆమోదం లేదని, అందులో రూ.1200కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. స్కిల్ కేసులో తొలుత రూ.3 వేల కోట్లని ఆ తరువాత రూ.370కోట్లు, అనంతరం రూ.27కోట్లని మాటమారుస్తూ చివర కు రుజువులు చూపలేకపోయారని ఎద్దేవా చేశారు. స్కిల్ స్కీము మంత్రివర్గ ఆమోదం తో చట్టప్రకారం జరిగిందని చెప్పారు. ప్రజాధనాన్ని లూటీ చేసింది జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని చంద్రబాబు కాదన్నారు. చెత్త పన్నుతో సహా అనేక పన్నులు వేశారని, విద్యుత్, బస్సు చార్జీలను విపరీతంగా పెంచారని విమర్శించారు. ఆ పెంచిన రూ.లక్షల కోట్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. అధికారులను, ప్రతిపక్షాన్ని బెదిరిస్తున్నది.. అక్రమ కేసులు పెడుతున్నది, హైకోర్టు జడ్జిలను బ్లాక్‌మెయిల్ చేయడానికి ప్రయత్నించిన పంచ్ ప్రభాకర్‌రెడ్డిని కాపాడుతున్నది కూడా జగన్ ప్రభుత్వమేనని ఆరోపించారు.

అపార్ట్‌మెంట్ ఫ్లాట్లలో వ్యభిచారం

● పోలీసుల దాడులు ● ముగ్గురి అరెస్టు

నెల్లూరు(క్రైం), జనవరి 18: నెల్లూరులోని ఓ అపార్ట్‌మెంట్‌లో భార్యభర్తలు రెండు ఫ్లాట్లను అద్దెకు తీసుకుని గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచార గృహం నిర్వహిస్తున్నారు. పక్కా సమాచారం అందుకున్న దర్గామిట్ట పోలీసులు గురువారం దాడిచేసి ఇద్దరు నిర్వాహకులు, ఒక విటుడిని అరెస్ట్ చేశారు. ముగ్గురు సెక్స్ వర్కర్లను హోమ్‌కు తరలించారు. పోలీసుల సమాచారం మేరకు... బాలాజీనగర్‌కు చెందిన శివయ్య, సుగుణ దంపతులు టెక్కేమిట్ట ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో మూడేళ్ల క్రితం పక్కపక్కనే రెండు ఫ్లాట్లను అద్దెకి తీసుకు న్నారు. ఇతర ప్రాంతాల నుంచి మహిళలు, యువతులను తీసుకువచ్చి వ్యభిచారం చేయిస్తున్నారు. స్థానికుల సమాచారంతో దర్గామిట్ట ఇన్‌స్పెక్టర్ అల్తాఫ్ అపార్ట్‌మెంట్‌పై నిఘా ఉంచారు. గురువారం తన సిబ్బందితో దాడి చేశారు. ఇతర ప్రాంతాలకు చెందిన ముగ్గురు యువతులు, నగరంలోని ప్రైవేటు బ్యాంకులో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేసే దక్కిలికి చెందిన పర్రి శివ అనే విటుడిని పట్టుకున్నారు. నిర్వాహకులైన భార్యభర్తలను అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన ఉండాలి

నెల్లూరు(క్రైం), జనవరి 18: ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ డీఎస్పీ అబ్దుల్ సుభాన్ సూచించారు. నెహ్రూ యువ కేంద్ర, ట్రాఫిక్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాలను ఈ నెల 11 నుంచి 18 వరకు నిర్వహించారు. ఇందులో భాగంగా 25 మంది వలంటీర్లకు రోడ్డు భద్రతపై శిక్షణ ఇచ్చారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం నగరంలోని ట్రాఫిక్ డీఎస్పీ కార్యాలయంలో ఆ వలంటీర్లకు డీఎస్పీ సుభాన్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి ఏ మహేంద్రరెడ్డి కూడా పాల్గొన్నారు.


ప్రశంసా పత్రాలు అందిస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ సుభాన్

మంత్రులకు గుణపాఠం తప్పదు !

● అంగన్‌వాడీల దీక్షలో మోహన్‌రావు ● కోటి సంతకాల సేకరణ

నెల్లూరు (వైద్యం), జనవరి 18 : అంగన్‌వాడీల ఆవేదన, బాధలను అర్థం చేసుకోలేని మంత్రులు అవాకులు, చవాకులు పేలుతున్నారని, వారికి ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదని సీఐటీయూ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు హెచ్చరించారు. అంగన్‌వాడీల విషయంలో ప్రభుత్వం వైఖరి సరికాదన్నారు. గురువారం కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీల దీక్ష 38వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని, ఎస్మా చట్టం ప్రయోగించటం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిశోర్, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు. రజక వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య, కటికాల వెంకటేశ్వర్లు, అంకయ్య తదితరులు అంగన్‌వాడీలకు మద్దతు తెలియచేశారు. కాగా, అంగన్‌వాడీలకు మద్దతుగా సీఐటీయూ నగర కమిటీ కోటి సంతకాల సేకరణ చేపట్టింది. గాంధీబొమ్మ కూడలిలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు సంతకాలు చేశారు. సీపీఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీలకు మద్దతుగా జరుగుతున్న సంతకాలు చేస్తున్న ప్రజలు

హాకీ ఆంధ్రప్రదేశ్ జిల్లా కార్యవర్గం ఎంపిక

నెల్లూరు (విద్య), జనవరి 18 : హాకీ ఆంధ్రప్రదేశ్ జిల్లా కార్యవర్గాన్ని గురువారం ఎంపిక చేశారు. నెల్లూరులోని నగరవనం పార్కులో జరిగిన సర్వసభ్య సమావేశంలో పలు హాకీ క్లబ్‌ల ప్రతినిధులు, హాకీ క్రీడాకారులు పాల్గొని క్రీడాంశాలపై చర్చించారు. అనంతరం జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాశ్వత సభ్యుడిగా వై శేషారెడ్డి, చైర్మన్‌గా డాక్టర్ పీ రవికుమార్, డైరెక్టర్‌గా పీ థామస్ పీటర్, గౌరవాధ్యక్షుడిగా చంద్రశేఖర్, అధ్యక్షుడిగా బోయళ పద్మజారెడ్డి, కార్యదర్శిగా పీ జగన్మోహన్‌రావు, కోశాధికారిగా పీ ప్రణయ్ సంతోష్ నియమితులయ్యారు. సీనియర్ ఉపాధ్యక్షురాలిగా కే కోటేశ్వరమ్మ, కార్యవర్గ సభ్యులుగా టీ శ్రీనివాసులు రెడ్డి, టీ కార్తీక్, ఎస్‌కే మస్తాన్, ఎం భాస్కర్‌రావు, ఆర్ లక్ష్మయ్య, సీహెచ్ శ్రీకాంత్, వై లావణ్య, పీ ప్రదీప్, ఏ సాయి ఎంపికయ్యారు. ఈ ఎన్నికలను డీఎస్‌డీవో ఆర్‌కే యతిరాజ్, జిల్లా ఒలం పిక్ సంఘం కార్యదర్శి గురుప్రసాద్, హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు చాణిక్యరాజు, అబ్జర్వర్ టీ స్వర్ణరాజు, హైకోర్టు న్యాయవాది పీఎల్‌వీ ప్రసాద్ పర్యవేక్షించారు.



హాకీ సంఘం జిల్లా నూతన కమిటీ

రజకులకు వైసీపీ చేసిందేమీ లేదు..

● రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

నెల్లూరు (వైద్యం), జనవరి 18 : వైసీపీ ప్రభుత్వం గత నాలుగున్నర ఏళ్ల పాలనలో రజకులకు చేసిందేమీ లేదని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య విమర్శించారు. గురువారం నెల్లూరులోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నేరెళ్ల శ్రీనివాసులు ఆధ్యక్షతన జరిగిన రజక వృత్తిదారుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడా రు. రజక వృత్తిదారులు ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో 50 ఏళ్లు దాటిన వారికి పింఛను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో మాదిరి ఇక్కడ కూడా ఆధునిక ధోబీఘాట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే 250 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందించాలన్నారు. లేదంటే రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులగుంట అంకయ్య, రిటైర్డ్ ఎంఈవో పాతపాటి రాధాకృష్ణ, పొదిలి మదన్, సంఘం జిల్లా నేతలు సురేంద్ర, బొప్పరాజు వెంకటేశ్వర్లు, బ్రహ్మదేవి వేదవతమ్మ, చేతివృత్తిదా రుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ దేవరకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ అసిస్టెంట్ల ఆందోళన

నెల్లూరు (వైద్యం) జనవరి 18 : తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని హెల్త్ అసిస్టెంట్లు ఆందోళన వ్యక్తం చేశారు. 2014 జూన్‌లోపు హెల్త్ అసిస్టెంట్లుగా ఉన్న వారిని పర్మినెంట్ చేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. అయితే ఇందుకు విరుద్ధంగా 2017లో చేరిన వారిని కూడా పర్మినెంట్ జాబితాలో చేరుస్తున్న అధికారులపై యునైటెడ్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం గురువారం డీఎంహెచ్‌వో డాక్టర్ పెంచలయ్య దగ్గరకు చేరింది. యూనియన్ నేతలు శివప్రసాద్, వెంకట శేషయ్యలు తమకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. జిల్లాలో 2014లో చేరిన హెల్త్ అసిస్టెంట్లు, పారామెడికల్ సిబ్బంది 168 మంది ఉన్నారని, వీరిలో 17 మందిని తొలగించి 2017లో విధుల్లో చేరిన వారిని చేర్చారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా జాబితాలో ఎవరి పేరైనా ఉంటే తొలగిస్తామని వెల్లడించారు. సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.


డీఎంహెచ్‌వోకు సమస్యను వివరిస్తున్న నేతలు

ఎన్టీఆర్ ఆశయ సాధనకు కలసి నడవాలి : మాలేపాటి

కావలి, జనవరి 18: ఎన్టీఆర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కలసి నడవాలని టీడీపీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. ఎన్టీ ఆర్ వర్ధంతిని గురువారం కావలిలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ కా ర్యాలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్, అన్నదాత మణి, జ్యోతి బాబూరావు, మొగిలి కల్లయ్య, బొట్లగుంట శ్రీహరి నాయుడు తది తరులు పాల్గొన్నారు.


కావలి : ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న మాలేపాటి సుబ్బానాయుడు


కందుకూరు : వెంకటాద్రిపాలెంలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న పోతుల రామారావు, ఇంటూరి రాజేష్, కంచర్ల శ్రీకాంత్ తదితరులు



ఆత్మకూరు: మున్సిపల్ బస్టాండ్ సెంటర్‌లో ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు


చేజర్ల : ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కన్నబాబు తదితరులు

కావలి రూరల్ : తుమ్మలపెంట సెంటర్‌లో టీడీపీ మండల అధ్యక్షుడు ఆవుల రామక్రిష్ణ ఆధ్వర్యంలో గురువారం ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాలేపాటి సుబ్బానాయుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పాల వెంకట్రావు, బొట్లగుంట శ్రీహరి నాయుడు, చెంచంగారి శ్రీనివాసులు, కోసూరి వెంకటేశ్వర్లు, వాయిల శ్రీనుబాబు, వాయిల శ్రీనివాసులు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు: స్థానిక టీడీపీ నాయకులు గురువారం ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు. బీద గిరిధర్ ఆధ్వర్యంలో పాత టీడీపీ కార్యాలయం వద్ద వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నా యకులు బండి శ్రీనివాసులు రెడ్డి, రామిశెట్టి కృష్ణచైతన్య, నెల్లూరు నిరంజన్‌రెడ్డి, విడవలూరు దశరథరామిరెడ్డి, తోట శ్రీహరి, అరగల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు: ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తామని కందుకూరు ఇన్ చార్జి ఇంటూరి నాగేశ్వరరావు అన్నా రు. గుడ్లూరు బస్టాండ్ సెంటర్‌లో గురువారం ఎన్టీఆర్ వర్ధంతిలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల నాయకులు జనిగర్ల నాగరాజు, చెన్నారెడ్డి మహేష్, ఉమ్మినేని సుబ్బారావు, చిత్తారి మల్లికార్జున, మేకపోతుల రాఘవయ్య, పువ్వాడి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

లింగసముద్రం: స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల గోపాలరావు, గాలంకి ప్రసాద్, కిలారి కొండయ్య, ఎన్ నారాయణ, ఏ. చిన సత్యం, గొల్లపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే పెదపవనిలో జరిగిన వేడుకల్లో నాయకులు వేముల గోపాలరావు, మాజీ ఎంపీపీ జీ కల్పన, జీ సాంబయ్య, డాక్టర్ జి నరసింగరావు, చినపవనిలో నాయకులు మోతుకూరి పర్వతాలు, సోంపల్లి మనోహర్, పీ మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: స్థానిక టీడీపీఈ కార్యాలయంలో గురువారం ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మాదాల లక్ష్మీనరసింహం, కాకుమాను ఆంజనేయులు, వలేటి నరసింహం, పరిటాల భాస్కర్‌రావు, గురిజాల బెంజిమెన్, గుత్తా కొండయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పోకూరు, వలేటివారిపాలెం గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పోకూరులో ఎన్టీఆర్ విగ్రహానికి ఇంటూరి రాజేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వలేటివారిపాలెం బస్టాండు సెంటరులో గురువారం రాత్రి టీడీపీ నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పెట్టారు. కార్యక్రమంలో ఘట్టమనేని చెంచురామయ్య, వీరమోసు అంజయ్య, కాకుమాను హర్షకుమార్, గుత్తా నాగమోహన్, గుత్తా మహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

జలదంకి: స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం ఎన్టీఆర్‌కు ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు పీ మధుమోహన్‌రెడ్డి, వంటేరు జయచంద్రారెడ్డి, పూనూరు భాస్కర్‌రెడ్డి, మండపల్లి మాల్యాద్రియాదవ్, పచ్చా పెంచలయ్యనాయుడు, ఏగూరి రఘు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయగిరి ఎమ్మెల్యేగా బొల్లినేని వెంకటరామారావును గెలిపించుకోవాలని నేతలు ప్రతిన బూనారు.

ఉలవపాడు: ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఘనంగా జరిగాయి. కరేడు, ఉలవపాడు, చాగొల్లు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో కందుకూరు టీడీపీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ పాల్గొన్నారు. కరేడు, చాగొల్లు గ్రామాల్లో అన్నదానం చేశారు. టీడీపీ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించి, అవసరమైన వారికి నెలకు మందులు అందచేశారు.

కొండాపురం: ఎన్టీఆర్ వర్ధంతిని టీడీపీ నాయకులు గురువారం జనసేన నాయకులతో కలసి ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ ఎం ఓంకారం అధ్వర్యంలో ఆదిమూర్తిపురం, సాయిపేట గ్రామాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యారవ క్రిష్ణయ్య, పోలినేని రమేష్, సీహెచ్.వెంకటాద్రి, కుంకు మోహనరావు, చాగంటి క్రిష్ణ, వల్లూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే బొల్లినేని వ్యతిరేక వర్గానికి చెందిన మాజీ జడ్పీటీసీ దామా మహేశ్వరరావు, బొట్లగుంట హరిబాబు, గంటా నరసింహులు, జాగర్లమూడి శ్రీను కొమ్మి ప్రభాకర్, పోలినేని చంద్రబాబునాయుడు తదితరులు ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కాగా ఇస్కపాలెంలో టీడీపీ నాయకుడు దామా శివబాబు ఆధ్వర్యంలో అన్నసంతర్పణ చేశారు.

కందుకూరు: ఎన్టీఆర్ వర్ధంతిని గురువారం కందుకూరులో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వెంగమాంబ ఫంక్షన్‌హాలులో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించటంతోపాటు అన్నదానం చేశారు. తొలుత ఏరియా ఆసుపత్రి సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా వెంగమాంబ ఫంక్షన్‌హాలుకు చేరుకుని సభ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దివి శివరాం ముందుగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సభలో ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దామా మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య, చిలకపాటి మధు, మాదాల లక్ష్మీనరసింహం, జనిగర్ల నాగరాజు, కంద్రా మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు. కందుకూరు నియోజకవర్గంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు, టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్‌లు పాల్గొన్నారు. వెంకటాద్రి పాలెంలో ఏర్పాటుచేసిన వర్ధంతిలో మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్, ఉన్నం నళినీదేవిలు పాల్గొని ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. వెంకటాద్రిపాలెంలో జరిగిన వేడుకల్లో ఇంటూరి నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

దగదర్తి (బిట్రగుంట) : సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్ అని జిల్లా టీడీపీ నాయకుడు మాలేపాటి రవీంద్రనాయుడు అన్నారు. దగదర్తి మండల కేంద్రంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యువనాయకుడు మాలేపాటి భానుచందర్ నాయుడు ఆధ్వర్యంలో యువత, మహిళలు ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు. అనంతరం పేద గిరిజనులకు మాలేపాటి సుధాకర్, కుటుంబ సభ్యులు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంచర్ల రాధయ్య, వెంకటకృష్ణ, జలదంకి.శ్రీహరి, వడ్డె వినయ్, ముప్పలసురేష్, పెవళ్ళి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట: బోగోలు టీడీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు వేంకటేశ్వర్లురెడ్డి, సుధీర్‌బాబు, రఘురాంనాయుడు, మాధవరావు, అంజయ్యయాదవ్, సుబ్బారావు ఉన్నారు.

కలిగిరి: స్థానిక టీడీపీ కార్యా లయంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడు కలు ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో బిజ్జం కృష్ణారెడ్డి, ఊసా మాల్యాద్రి, కాకు మహేష్ స్వర్ణ కొండయ్య నిశ్శంకర సురేష్, బండారు లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు. పెద్దపాడులో ఎన్టీఆర్ విగ్రహానికి రైతు నాయకుడు బీవీరామారావు, మాజీ సర్పంచి మొక్కా హజరత్ బాబు, గంజాం రాఘవేంద్ర, గ్రామ స్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఆత్మకూరు: ఆత్మకూరు మండల, మున్సిపాల్టీ పరిధిలో నందమూరి తారకరామారావు వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని మున్సిపాల్టీ బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చంద్రా వెంకటసుబ్బానాయుడు, పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు కేతా విజయభాస్కర్‌రెడ్డి, సుంకర పెంచల చౌదరి, తెలుగు యువత మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి మద్దినేని నారాయణ, పయ్యావుల మారుతినాయుడు, పలు వురు టీడీపీ నేతలు, అభిమానులు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.


ఆత్మకూరు పట్టణంలోని బీఎస్ఆర్ సెంటర్‌లో మున్సిపల్ కౌన్సిలర్ షేక్ గౌస్‌బాష ఆధ్వర్యంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో టీడీపీ పట్టణ కార్యదర్శి పల్లవోలు జయాకర్, ఎస్ఆర్ఐ మీరామొహిద్దీన్, ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు బాలకృష్ణ, హజరత్‌బాబు, సుబ్బారెడ్డి, సంషీద్, రమణయ్య, పలువురు టీడీపీ నేతలు, అభిమానులు తదితరులు పాల్గొని ఎన్టీఆర్ చిత్రాపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

సంగం: సంగంలోని జాతీయ రహదారి కూడలి వద్ద ఎన్టీఆర్ జంక్షన్‌లో గురువారం ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు జి శ్రీనివాసులు యాదవ్, బి శ్రీనివాసులురెడ్డి, కోటు కరుణాకర్‌రెడ్డి, కాకు వెంకటేశ్వర్లు యాదవ్, షేక్ బాబు, ఉక్కాల శ్రీనివాసులు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కె మంజుల నాయుడు, కొరిమెర్ల శ్రీనివాస్ చౌదరి, ఖాదర్ బాషా, ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరం: మండలంలోని సోమశిల, అనంతసాగరం, కమ్మవారిపల్లి, గౌరవరం గ్రామాల్లో గురువారం దివంగత నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు సడ్డా రవీంద్రారెడ్డి, నాయకులు చల్లా నర్సారెడ్డి, చల్లా శివారెడ్డి, గూడూరు శ్రీకాంత్‌రెడ్డి, చంద్ర రాజయ్య నాయుడు, కాసా సుబ్బారెడ్డి, పెద్ద నూరారెడ్డి, శాఖమూరి వెంకటేశ్వర్లనాయుడు, చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, శాఖమూరి రవి, నిస్సార్, తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడు : ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గురువారం తిక్కవరం, కంద్రిక గ్రామాల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నివాళులర్పించారు. మండల కేంద్రంలో యువత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్ నాయుడు, వెంకటేశ్వర్లు, చంద్రబాబు, శ్రీనివాసులు, రవి, సుబ్బారావు, నాగేశ్వరావు, వెంకట్ చౌదరి, హర్ష తదితరులు పాల్గొన్నారు.

చేజర్ల: చేజర్ల మండలంలో గురువారం దివంగత ఎన్‌టీఆర్ వర్ధంతి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. చేజర్లలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రావి పెంచలరెడ్డి, మాజీ సర్పంచ్ రావి లక్ష్మీనరసారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండు సమీపంలో ఉన్న ఎన్‌టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కన్నబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రక్తదానం, అన్నదానం నిర్వహించారు. నాగులవెల్లటూరులో టీడీపీ సీనియర్ నాయకుడు వేలూరు కేశవచౌదరి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రకదాన శిబిరాన్ని ఏర్నాటు చేశారు. కొట్టాలు


ఉలవపాడులో ఇంటూరి తదితరులు

గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో పెంచలనాయుడు, నారాయణరెడ్డి, బీసీ నాయకులు చీర్ల వెంకటేశ్వర్లు, సుదీర్, సుందరయ్య, హాజరత్, మస్తాన్ కృష్ణ, గోపి పాల్గొన్నారు.

దుత్తలూరు(ఉదయగిరి రూరల్): దుత్తలూరు సెంటర్‌లో గురువారం మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు, నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం, నాయకులు మల్లంపాటి గురవయ్య నాయుడు, శ్రీకుర్తి రవీంద్రబాబు, చీదర్ల మల్లికార్జున, కండ్లగుంట వెంకటరెడ్డి, గుండాల కృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, దయానందం పాల్గొన్నారు.

సీతారామపురం: మండల కేంద్రంలోని సీతారామపురం బస్టాండ్ సెంటర్ వద్ద గురువారం టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉదయగిరి నియోజకవర్గ నాయకుడు బోగినేని కాశీరావు, టీడీపీ మండల కన్వీనర్ కప్ప ప్రభాకర్‌రాజు, సీతారామపురం గ్రామపంచాయతీ సర్పంచ్ భాగ్యకుమారి, టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, జాషువా, జనసేన పార్టీ మండల ఇన్‌చార్జి పాలిశెట్టి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి అల్లూరి రవీంద్ర, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉదయగిరి రూరల్ : స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నక్యాంటీన్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్యాంటీన్ ప్రారంభించి 210 రోజులు పూర్తయిన సందర్భంగా నిర్వాహకుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, నాయకులు రియాజ్, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, నరసింహా, ఓబులరెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, గూడూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వింజమూరు : పట్టణంలోని పాతబస్టాండ్ సెంటర్‌ల ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొంగటి రఘునాథరెడ్డి, మాజీ వీఎంసీ చైర్మన్ దంతులూరు వెంకటేశ్వరరావు, నాయకులు గూడా నర్సారెడ్డి, తిరుపతి ఆచారి మహేంద్ర, ఎరుకల నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు, ఎమ్మెస్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సంగమేశ్వరుడి గిరి ప్రదక్షిణ

సంగం, జనవరి 18: సంగమేశ్వరుడి గిరి ప్రదక్షిణ గురువారం ముగిసింది. సంగం కొండ చుట్టూ ఉన్న కొరిమెర్ల, తలుపూరుపాడు, తరుణవాయి గ్రామాల్లో గ్రామోత్సవం నిర్వహించి గురువారం సాయంత్రం సంగం పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించి ఆలయానికి చేర్చారు.

సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీల నిరసన

కావలిటౌన్, జనవరి 18: సమ్మెలో భాగంగా గురువారం ట్రంకు రోడ్డులో అంగన్‌వాడీలు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమై ప్రదర్శనలో నాయకులు బ్రిడ్జి కూడలిలోని అంబేద్కర్ విగ్రహం, గాంధీ విగ్రహాల వద్దకు వెళ్లి నివాళులర్పించారు. అనంతరం ఆర్టీసీ కూడలి మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శన సాగింది. అనంతరం ముసునూరులోని ఐసీడీఎస్ కార్యాలయానికి చేరుకుని ప్రభుత్వం ఇచ్చిన నోటీసులకు అంగన్‌వాడీలు సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పసుపులేటి పెంచలయ్య, పట్టణ కార్యదర్శి కృష్ణమోహన్, మధుసూదన్‌రావు, రైతు నాయకులు రావి మాల్యాద్రి, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాళ్లు రఘురావమ్మ, విజయలత, సుభాషిణ, వజ్రమ్మ, కళావతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. గురువారం వారు విధులను బహిష్కరించి ఆత్మకూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో బైఠాయించి సమ్మెను కొనసాగించారు. వీరికి మద్దతుగా సీపీఎం, సీఐటీయు నాయకులు ఆత్మకూరు నాగయ్య, కె డేవిడ్‌రాజు శిబిరానికి విచ్చేసి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కమిటీ ప్రధాన కార్యదర్శి పి రాధ, పలువురు సెక్టార్ లీడర్లు కె రమణమ్మ, కామేశ్వరి, జమీల, విజయలక్ష్మీ, రూతమ్మ, విజయలక్ష్మీ, శ్రీదేవి, ఏ మస్తానమ్మ, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.



కావలిలో అంగన్‌వాడీల ప్రదర్శన

ఉదయగిరి రూరల్: ప్రభుత్వం ఎన్నిరకాల బెదిరింపులకు గురిచేసినా సమ్మె ఆపే ప్రసక్తేలేదని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుజాతమ్మ, రెహానాబేగం పేర్కొన్నారు. గురువారం ఉదయగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన నోటీసులకు సీడీపీవో పచ్చవ లావణ్యకు సంజాయిషీ నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కాకు వెంకటయ్య, కోడె రమణయ్య,అంగన్‌వాడీ వర్కర్క్ యూనియన్ నాయకురాళ్లు మస్తానమ్మ, కొండమ్మ, ప్రమీల, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీ చింపివేత



చిరిగిపోయిన ఫ్లెక్సీ

ఉలవపాడు, జనవరి 18 : ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించేశారు. ఈ సంఘటన మండలంలోని కరేడులో బుధవారం రాత్రి జరిగింది. టీడీపీ శ్రేణుల కథనం మేరకు, ఎన్టీఆర్ విగ్రహం వద్ద వర్ధంతి ఏర్పాట్లు చేసుకుంటూ కూతవేటు దూరంలో ఉన్న మార్కెట్ ఏరియాలో ఎన్టీఆర్ ఫ్లెక్సీ కట్టారు. తెల్లవారేసరికి ఫ్లెక్సీ చిరిగిపోయుంది. కావాలనే కొందరు గ్రామంలో గొడవలు సృష్టించడానికి ఇలాంటి కవ్వింపు చర్యలకు దిగారని వారు పేర్కొన్నారు. ఈ విషయాన్ని టీడీపీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వారిని శాంతింప చేశారు. మరో ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకోవాలన్నారు.

యువతే జాతీయ సంపద

కావలి, జనవరి 18: దేశ యువతే జాతీయ సంపదని రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ భవనంలో గురువారం జాతీయ యువజన వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సన్మార్గంలో పయనించేలా విద్యా విధా నాలు ఉండాలన్నారు. అభయం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఈ వెంకటేశ్వర్లు, రెడ్‌క్రాస్ కావలిశాఖ చైర్మన్ రవిప్రకాష్ తదితరులు మాట్లాడారు. అనంతరం ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా రాష్ట్రస్థాయి అవార్డు పొందిన సాయితేజను, కలిగిరి మండల రెడ్‌క్రాస్ చైర్మన్ ఆవుల శ్రీనివాసులరెడ్డిని, టీమ్ సేవియర్స్ ప్రణీత్, రమణ సుందరలను సత్కరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ బాధ్యులు దామిశెట్టి సుధీర్ నాయుడు, గ్రంధం ప్రస న్నాంజనేయులు, కలికి శ్రీహరి రెడ్డి, హరినారపరెడ్డి, డాక్టర్ రేవంత్‌కుమార్, మంగళగిరి వేణు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

జలదంకి, జనవరి 18: టీడీపీ కార్యకర్తల సంక్షేమనిధి నుంచి రోడ్డుప్రమాదంలో మృతిచెందిన జలదంకి మండలం కమ్మవారిపాలెంకు చెందిన మహిళా కార్యకర్త కమ్మ విజయమ్మ కుటుంబానికి రూ.2లక్షలను యువ నాయకులు నారా లోకేష్ మంజూరు చేశారు. ఈ మేరకు చెక్కును గురువారం వరికుంటపాడులో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు ఆధ్వర్యంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతిలో విజయమ్మ భర్త మాల్యాద్రినాయుడుకి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మధురెడ్డి, బాస్కర్‌రెడ్డి, ఉన్నం రవినాయుడు, పచ్చా పెంచలయ్యనాయుడు, మందపల్లి మాల్యాద్రియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వెండి కిరీట దాతకు సన్మానం

కావలి రూరల్, జనవరి 18: మండలంలోని తుమ్మలపెంట షిరిడీ సాయిబాబా ఆలయంలో గురువారం ఆలయ ట్రస్ట్ చైర్మన్ అళహరి చిట్టిబాబు ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి వెండి కిరీటం బహూకరించిన ప్రవాసభారతీయురాలు పాలడుగు ఝాన్సీలక్ష్మీరాజ్యంను శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నసంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో పాలడుగు వెంకటరత్నంనాయుడు, అళహరి గోపిక్రిష్ణ చలివేంద్రం వెంకటప్రసాద్, అళహరి క్రిష్ణ పాల్గొన్నారు.

పిచ్చి మొక్కల తొలగింపు

సంగం, జనవరి 18: స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను గురువారం ఎక్స్‌కవేటర్‌తో తొలగించి శుభ్రంచేశారు. ఈనెల 2న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ హరినారాయణన్ వైద్యశాల తనిఖీచేసి వైద్యశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉండడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన వైద్యాధికారి ఎక్స్‌కవేటర్‌తో పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేశారు.

ఆరోగ్య ఉపకేంద్రం తనిఖీ

ఉదయగిరి రూరల్, జనవరి 18: మండలంలోని గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గుడినరవ ఆరోగ్య ఉపకేంద్రాన్ని గురువారం జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ బృందం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ సభ్యులు రమేష్, సహన ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీల రికార్డులను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి ఎం శివకల్పన, ఆరోగ్య బోధకుడు వెంకటసుబ్బయ్య, ఆరోగ్య పర్యవేక్షకుడు చెన్నయ్య, ఎంఎల్‌హెచ్‌పీలు జ్యోతి, మెర్సీ, సిబ్బంది పాల్గొన్నారు.

కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ


విజేతలతో కాకర్ల సురేష్

వింజమూరు, జనవరి 18: వింజమూరు పంచాయతీలోని బొమ్మరాచెరువు కేంద్రంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని అన్ని మండలాలకు చెందిన మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన ఉదయగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించామని, వారిని ఎంపిక చేసి ఫైనల్‌గా మా కేంద్రంలో నిర్వహిస్తున్నామని, ఇక్కడ గెలిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామని, అలాగే పాల్గొన్న ప్రతి మహిళలకు బహుమతి ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. పాల్గొన్న వారికి భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జగన్ దోపిడీని ప్రచారం చేయాలి : బొల్లినేని

వరికుంటపాడు, జనవరి 18: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సాగిస్తున్న దోపిడీ, అవినీతిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేయాలని మాజీ శాసనసభ్యుడు బొల్లినేని వెంకటరామారావు అన్నారు. గురువారం స్థానిక జాతీయ రహదారి సమీపంలో ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కన్వీనర్ చంద్ర మధుసూదనరావు అధ్యక్షతన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు. అవినీతికి తావు లేకుండా పరిపాలన సాగించిన ఘనత చంద్రబాబునాయుడికే దక్కిందన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం పార్టీ అభివృద్ధికి సహకరించిన వ్యాపారవేత్తలు, ఎన్ఆర్ఐలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గణేశ్వరాపురం గ్రామానికి చెందిన వైసీపీ యువజన నాయకుడు పేరం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే కాంచెరువు, కనియంపాడు, తూర్పుబోయమడగల, కృష్ణంరాజుపల్లి, వరికుంటపాడు తదితర గ్రామాల నుంచి సైతం పార్టీలో చేరిన కార్యకర్తలకు బొల్లినేని పార్టీ కండువా కప్పి సాదారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంచలబాబుయాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, చంద్ర ఉమామహేశ్వరరావు, ముజ్జె లక్ష్మీనారాయణ, పోకా మహేష్, పోలిబోయినశ్రీకాంత్, చంద్ర వెంకయ్య, నూనె వేణి, పఠాన్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

తీరప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : బీఎమ్మార్


సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు

బిట్రగుంట, జనవరి 18: సమన్వయ లోపంతో తీరప్రాంతంలో చేయాల్సినంత అభివృద్ధి చేయలేక పోయామని, ఇకపై అలాంటి పరిస్థితి ఉండదని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. బోగోలు మండలం తాటిచెట్లపాలెంలో గురువారం గ్రామ సభ జరిగింది. అనంతరం వారు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెదకాపులు మాట్లాడుతూ పదేళ్లుగా ఎమ్మెల్యే గ్రామాన్ని పట్టించుకోలేదన్నారు. అనంతరం గ్రామ సమస్యలపై వినతి పత్రాలు అందచేశారు. స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యేలు తీరంలో అభివృద్ధి పనులు చేస్తామని కోదండరాముడి ఎదుట చెబుతున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు హేమంత్‌కుమార్, ఎంపీడీవో వెంకటసుబ్బారావు, మండల అధికారులు పాల్గొన్నారు.

● శాంతించిన గంగపుత్రులు

ఎమ్మెల్యే గ్రామంలో అభివృద్ధి పనులు ఏమీ చేయలేదని తాటిచెట్లపాలెం గ్రామస్థులు ఆగ్రహంతో ఉన్నారు. గ్రామకాపులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సభకు వచ్చేందుకు నిరాకరించారు. రాజ్యసభ సభ్యుడు బీద రాకతో వారు శాంతించారు. సభకు హాజరయ్యారు.

బీటీఏ కార్యాలయం ప్రారంభం

కందుకూరు, జనవరి 18: బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) డివిజన్ కార్యాలయాన్ని గురువారం కందుకూరులో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కందుకూరు, కావలి ఎంఈవోలు ఎంవీ ప్రసాద్, బండి గోవిందయ్య మాట్లాడుతూ బీటీఏ ఉపాధ్యాయులు ఎక్కువసేపు పాఠశాలలో పనిచేయటం ద్వారా మిగిలిన సంఘాల వారికి ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బీటీఏ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు మణిసుబ్బు మాట్లాడుతూ త్వరలో సిల్వర్‌జూబ్లీ ఉత్సవాలు జరుపుకోనున్న బీటీఏను రాష్ట్రస్థాయిలో ఉన్నతసంఘంగా తీర్చిదిద్దటానికి సంఘంలోని ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాన ప్రసాదు, కళ్లగుంట మోహనరావు, సంగా మహేంద్ర, కట్టా రమేష్, శ్రీనివాసరావు, లక్ష్మయ్య, షేక్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలిక మృతి


మోక్షయజ్ఞ మృతదేహం

వలేటివారిపాలెం, జనవరి 18: తినుబండారాలు కొనుక్కొని రహదారి పక్కన నడిచి వెళ్తున్న పదేళ్ల పాపను కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటన మండలంలోని అయ్యవారిపల్లెలో గురువారం సాయంత్రం జరిగింది. ఈ ప్రమాదంలో లింగసముద్రం మండలం ఎర్రారెడ్డిపాలెంనకు చెందిన హల్లు ప్రసాద్ కుమార్తె మోక్షయజ్ఞ (10) మృతి చెందింది. ఎస్ఐ బాలమహేంద్రనాయక్ కథనం మేరకు, మోక్షయజ్ఞ అయ్యవారిపల్లెలోని తన అమ్మమ్మ దగ్గర ఉంటూ చదువుకుంటోంది. అమ్మమ్మ ఇంటి పక్కన ఉన్న బంకులో తినుబండారాలు కొనుక్కొని రహదారి పక్కన వెళ్తున్న బాలికను పామూరు వైపు వెళ్తున్న కారు వేగంగా వచ్చి ఢీకొట్టాడు. దీంతో పాపకు తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ తన కారులోనే కందుకూరులోని ప్రైవేట్ హస్పిటల్‌కు తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించాడు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. పాప మృతదేహన్ని పోస్టుమార్టం అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు. పాప తండ్రి ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు ఏసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గ్రావెల్ అక్రమ రవాణా అడ్డగింపు

లింగసముద్రం, జనవరి 18: మండలంలోని పెంట్రాల పంచాయతీలో గల గ్రేజింగ్ భూముల్లో గ్రావెల్ అక్రమ రవాణాను ఆ గ్రామ ఎస్సీ కాలనీ యువకులు అడ్డుకున్నారు.గురువారం ఉదయం నుంచి వాకమళ్లవారి పాలెంకి చెందిన కొందరు గ్రావెల్‌ను ట్రాక్టర్‌ల ద్వారా తరలిస్తున్నారని తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ఎస్సీ కాలనీలోని వైసీపీ, టీడీపీలకు చెందిన యువకులు జడ కుమార్, జడ కొండయ్య, ఓరుపల్లి మనోజ్, జె పవన్, మహేష్ తదితరులు వెళ్లి అడ్డుకున్నారు.తమ గ్రామ భూముల్లో గ్రావెల్ తవ్వి తరలించేందుకు ఒప్పుకోబోమని తేల్చి చెప్పారు. అనంతరం యువకులు లింగసముద్రంలోని ఎంపీడీవో కార్యాయానికి వెళ్లి గ్రావెల్ అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో యుశేషుబాబుకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అజయ్, ప్రవీణ్, సతీష్, జేమ్స్, వెంకట్రావు, పరంజ్యోతి, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.


గ్రావెల్ అక్రమ రవాణాను అడ్డుకుంటున్న ఎస్సీ కాలనీ యువకులు

సంక్షేమాన్ని తెలిపిన నేత ఎన్టీఆర్

మాజీ ముఖ్యమంత్రికి టీడీపీ శ్రేణుల ఘన నివాళి ● గ్రామ గ్రామాన వర్ధంతి కార్యక్రమాలు

బుచ్చిరెడ్డిపాళెం, జనవరి 18: యావత్ దేశానికే సంక్షేమం అంటే ఏమిటో తెలియజేసిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. గురువారం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆయన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. డీఎల్ఎస్ఆర్ హైస్కూలు క్రీడా ప్రాంగణంలో బండ్ల కొండయ్య, కాలంశెట్టి కిషోర్ అధ్వర్యంలో వాలీబాల్ పోటీలు ప్రారంభించారు. గాంధీ బొమ్మ సెంటర్లో తెలుగు యువత అధ్యక్షుడు విజం మహేష్ బ్రదర్స్, రామా నాయుడు తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన దుప్పట్ల పంపిణీ, అన్నదానంలో దినేష్ పాల్గొన్నారు. తదుపరి ఖాజానగర్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. దామరమడుగులో మహేష్, గోపి తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతిలో అన్నదానం చేశారు. ఎంవీ శేషయ్య, బత్తల హరికృష్ణ, హరనాథ్, చైతన్య, నందకుమార్, కోదండరామిరెడ్డి, ఉమ్మయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కొడవలూరు : నార్తురాజుపాలెంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దుప్పట్లు పంపిణీ చేశారు. నాయకులు కోటంరెడ్డి అమరేంద్ర రెడ్డి, పల్లంరెడ్డి సురేష్‌రెడ్డి, చెముకుల చైతన్య, చెక్కా మదన్, కేతూ వెంక టరమణారెడ్డి, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, గరికపాటి రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోవూరు :పీఆర్ఆర్ కాలనీ కూడలిలో ఎన్టీఆర్‌కు టీడీపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అన్నదానం చేశారు. నాయకులు ఇంతా మల్లారెడ్డి యాకసిరి వెంకటరమణమ్మ, నాటకరాని వెంకట్, బాలరవి, కే సుధాకర రెడ్డి, జెట్టి రాజగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు. గంగవరంలో అన్నదానాన్ని టీడీపీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర్లు రెడ్డి ప్రారంభించారు. నాయకులు బుధవరపు శివకుమార్, గూటూరు శ్రీధర్ నాయుడు, అజిగంటి రమణయ్య, కలికి సత్య నారాయణరెడ్డి, ఇంటూరు విజయకుమార్, కుంకాల జనార్దన్, జొన్నాదుల శివకుమార్ పాల్గొన్నారు.

ఇందుకూరు పేట : మండలంలోని కొత్తూరులో పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జయహో బీసీ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అన్నదానం చేశారు. సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో రావెళ్ల వీరేంద్రచౌదరి, చెంచుకిషోర్‌యాదవ్, మునగాల రంగారావు, సుభాన్‌బాషా, ఉప్పల భాస్కర్, కొండూరు పోలిశెట్టి తదిత రులు పాల్గొన్నారు.

విడవలూరు : టీడీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు చెముకుల శ్రీనివాసులు అధ్యక్షతన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ, అన్నదానం చేశారు. పార్లపల్లిలో పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, ముదివర్తిలో ఉచ్చూరు శ్రీహరిరెడ్డి, నన్నం శేషయ్య, ముదివర్తి వెంకటేశ్వర్లు, చెముకుల కృష్ణ చైతన్య, మాతూరు శ్రీనివాసులురెడ్డి, రామిశెట్టి వెంకటేశ్వర్లు, సత్యంరెడ్డి, తాతా బాలకృష్ణ, అశోక్ పాల్గొన్నారు.



పొదలకూరులో నివాళులర్పిస్తున్న నాయకులు

ముత్తుకూరు : ప్రజా సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీ ఆర్ అని టీడీపీ సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి కొనియాడారు. ముత్తుకూరు కూడలిలో గురువారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జునయాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు ఈపూరు మునిరెడ్డి, నాయకులు యదనపర్తి శ్యామ్‌రెడ్డి, బొలిగర్ల శ్రీనివాసులు, తుమ్మూరు విజయకుమార్‌రెడ్డి, అక్కయ్యగారి ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాచలం ఎన్టీ రామారావు వర్ధంతిని గురువారం వెంకటాచలంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు, అభిమానులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుమ్మడి రాజాయాదవ్, కుంకాల దశరథ నాగేంద్రప్రసాద్, మావిళ్లపల్లి శ్రీనివాసులునాయుడు, వల్లూరు రమేష్‌నాయుడు, దువ్వూరు లక్ష్మమ్మ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు. అలాగే కసుమూరులో టీడీపీ నేతలు లఘుంసాని వెంకయ్యనాయుడు, సయ్యద్ అన్వర్, కడివేటి వెంకయ్య, కూరపాటి మస్తానయ్య, రమేష్ నాయుడు సంయుక్త ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు వర్ధంతి నిర్వహించారు.

తోటపల్లిగూడూరు : మండలంలోని నరుకూరులో కొణతం రఘుబాబు, సౌత్ ఆములూరులో గుడ్లూరు గోపాల్‌నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. ఎన్టీఆర్ చిత్రపటానికి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిరుపేదలకు అన్నదానం చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మండల అధ్యక్షుడు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, నాయకులు సోమిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోడూరు శ్రీనివాసరెడ్డి, వీరబోయిన గంగాధర్, చావా కోటయ్యనాయుడు, గుడ్లూరు శ్రీధర్, చావా రమేష్, పచ్చ పసుపతి, పచ్చ శ్రీహరి, చుక్కపల్లి మల్లికార్జున, పాకం వెంకయ్య, వెంకటేశ్వర్లు, సుధీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, సోమిరెడ్డి సమక్షంలో పలువురు టీడీపీలో చేరారు.

ముత్తుకూరు: స్థానిక టీడీపీ నేతలు ఏకొల్లు కోదండరామయ్య, రాగాల శివకృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. దీనిని సోమిరెడ్డి ప్రారంభించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పొదలకూరు : టీడీపీ కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి జరిగింది. ఆయన విగ్రహానికి టీడీపీ మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్‌బాబు, బొద్దులూరి మల్లికార్జున్ నాయుడు, కోడూరు పెంచలభాస్కర్‌రెడ్డి, అక్కెం సుధాకర్‌రెడ్డి, పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కోవూరు బక్కయ్యనాయుడు, అడపాల సుధాకర్‌రెడ్డి, పులిపాటి వెంకటరత్నంనాయుడు, హనుమారెడ్డి, కలిచేటి ప్రభాకర్ రెడ్డి, షేక్ జమీర్‌బాషా, ఆదాల సుగుణ, వేంపులూరు అరుణ పాల్గొన్నారు.

మనుబోలు: స్థానిక వీరభద్రస్వామి దేవస్థానం వద్ద తెలుగు యువత తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పచ్చిపాల లక్ష్మణరెడ్డి, కలికి రమేష్‌రెడ్డి, కిరణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, అంకయ్య గౌడ్, దండు చంద్రశేఖర్‌రెడ్డి, చేరెడ్డి పట్టాభిరామిరెడ్డి, పొట్టి నాగేంద్ర, చేవూరు రమేష్, రాజాగౌడ్, సుమంత్, శ్రీను, సురేష్ పాల్గొన్నారు.

రాపూరు(డక్కిలి) : రాపూరులో ఎన్టీఆర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల టీడీపీ అధ్యక్షుడు జోరేపల్లి వెంకటేశ్వర్లు రెడ్డి, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నువ్వుల శివరామకృష్ణ, పార్టీ అధికార ప్రతినిధి కోండ్లపూడి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైదాపురం : స్థానిక టీడీపీ కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షుడు కట్టా మోహన్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతిని నిర్వహించారు. నాయకులు కొండూరు సుబ్రహ్మణ్యంరాజు, వెంకటేశ్వర్లు రెడ్డి, రాజశేఖర్ రాజు, మస్తాన్ నాయుడు, సురేంద్ర, సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



కోవూరులో...



సైదాపురంలో...



బుచ్చిలో.

రాష్ట్రాన్ని అరాచక ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారు : సోమిరెడ్డి

మనుబోలు, జనవరి 18: అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌ను ఐదేళ్లలో జగన్ అరాచక ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మడమనూరు గ్రామంలో గురువారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి గ్రామ టీడీపీ నాయకులు నూనెలక్ష్మయ్య, ఉడతా విజయ్‌కుమార్, సుధీర్, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. బీసీ కాలనీ నుంచి గ్రామం వరకు ఇంటింటా తిరిగి కరపత్రాలు అందించి టీడీపీ ఆరు పథకాల గురించి వివరించారు. అనంతరం పలువురు మహిళలు, యువకులు టీడీపీ తీర్థం పుచ్చుకోగా వారికి సోమిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ-జనసేన గెలిచి తీరుతుందన్నారు. అంతకు మునుపు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి, నాయకులు రామకృష్ణయ్య, బొమ్మి సురేంద్ర, లక్ష్మయ్య, విజయ్‌కుమార్, మస్తాన్‌నాయుడు, మధునాయుడు, రామిరెడ్డి, వెంకటరమణయ్య, అంకయ్య గౌడ్, ప్రసాద్, చిట్టిబాబు, సర్వేపల్లి ఇన్‌చార్జి తాళ్ళపాక సత్యనారాయణ, రాధాకృష్ణమనాయుడు, శ్రీధర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, దండు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మడమనూరులో పర్యటిస్తున్న చంద్రమోహన్ రెడ్డి

వెంకటాచలంలో అంగన్‌వాడీల ప్రదర్శన

వెంకటాచలం, జనవరి 18: స్థానిక సీడీపీవో కార్యాలయం ఎదుట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్మికులకు ఇచ్చిన షోకాజ్ నోటీసులను నిరసిస్తూ గురువారం అంగన్‌వాడీలు భారీ ప్రదర్శన చేపట్టారు. తొలుత తహసీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి వెంకటాచలంలోని అన్ని వీధుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఐటీయు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమా మాట్లాడుతూ వెంటనే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు ఓడూరు వెంకటకృష్ణయ్య, యూనియన్ నాయకులు స్వర్ణలత, సంపూర్ణ, విజయ, ధనమ్మ, కామాక్షమ్మ, పుష్పవేనమ్మ, ఇందిర, మోక్షలక్ష్మి తదితరులున్నారు.

మొగళ్లూరులో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు

పొదలకూరు, జనవరి 18 : మండలంలోని మొగళ్లూరు గ్రామంలో రూ.30లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైన్లను వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం పంచాయతీ పరిధిలోని రైతులకు అసైన్డ్ భూముల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు ఎంపీడీవో నగేష్ కుమారి, తహసీల్దారు వీరవసంతకుమార్, గ్రామ సర్పంచ్ ఆకుల లక్ష్మీ, ఎంపీపీ కందుకూరు సుబ్బరాయుడు, జడ్పీటీసీ తెనాలి నిర్మలమ్మ, ఎంపీటీసీ చెన్నూరు విజయలక్ష్మీ, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ కోనం బ్రహ్మయ్య, శ్రీనివాసులురెడ్డి, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

'శుభమస్తు' 2వ కారు విజేత రవళి

నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 18 : నగరంలోని శుభమస్తు షాపింగ్‌మాల్‌లో గురువారం రాత్రి 37వ స్కూటర్ డ్రా, రెండవ కారు డ్రా కార్యక్రమాలు జరిగాయి. ముఖ్య అతిథిగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హాజరై లక్కీ డిప్ ద్వారా విజేతలను ఎంపిక చేశారు. రెండవ కారు విజేతగా రవళి (కూపన్ నెంబరు 242436), 37వ ఎలక్ట్రిక్ స్కూటర్ విజేతగా రాజ్యలక్ష్మి (కూపన్ నెంబరు06328) ఎంపికయ్యారు. వారిని మంత్రి ఫోన్‌లో పలకరించి అభినందనలు తెలిపారు. ప్రతి ఏటా లక్కీకూపన్ల ద్వారా విజేతలకు విలువైన బహుమతులు ఇస్తున్నందుకు 'శుభమస్తు' యాజమాన్యాన్ని అభినందించారు. మాల్ అధినేత బయ్యా శ్రీనివాసులు మాట్లాడుతూ తాము లాభాపేక్ష లేకుండా వ్యాపారం చేయడంతోపాటు సామాజిక సేవల్లో ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, బయ్యా రవి, శ్రీనివాస్, రాణాప్రతాప్, సురేష్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విజేతకు అందజేస్తున్న మంత్రి కాకాణి

నెల్లూరు సిటీ, రూరల్ కోవూరు, సర్వేపల్లి

జోహార్ ఎన్టీఆర్

నందమూరి తారక రాముడికి ఘన నివాళి



33వ డివిజన్ వాటర్ ట్యాంక్ వద్ద ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

నెల్లూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 28వ వర్ధంతి సందర్భంగా గురువారం నగరంలో ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనేక ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటాలు ఏర్పాటు చేసి పుష్పాంజలి ఘటించారు. 13వ డివిజన్ యలమవారిదిన్నె, మిట్టపాళెంలో జరిగిన కార్యక్రమాల్లో మాజీ మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఓ దివ్యాంగుడికి రూ.50 వేలు విలువ చేసే ట్రైసైకిల్‌ను అందజేశారు. టీడీపీ జెండాను ఆవిష్కరించారు. మూలాపేట అలంకార్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి నారాయణతోపాటు పలువురు నేతలు, అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 47వ డివిజన్ గుప్తాపార్కు సెంటర్లో మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుజాతారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ఇన్‌చార్జి గణేష్‌కుమార్ అన్నదానం చేశారు. 33వ డివిజన్ వాటర్ ట్యాంక్ వద్ద టీడీపీ నేతలు, అభిమానులు ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పిం చారు. నాయకులు అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, దామినేని బుజ్జయ్య నాయుడు, మన్నెం పెంచల నాయుడు, తలపనేని రమేష్ నాయుడు, హజరత్ నాయుడు తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు. టీడీపీ నాయకుడు ఆలూరు వెంకటేశ్వర్లు చౌదరి జీజీహెచ్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

రూరల్‌లో ఎన్టీఆర్ వర్ధంతి

నెల్లూరు రూరల్, జనవరి 18 : నెల్లూరు రూరల్‌లోని పలు గ్రామాలు, ప్రాంతాల్లో టీడీపీ నాయకులు, నందమూరి అభిమానులు ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసిన నివాళి అర్పించారు. సినీ నటుడిగా, ముఖ్యమంత్రిగా ఆయన విశిష్టతను కొనియాడారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి 2వ డివిజన్ గుడిపల్లిపాడు వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తారక రాముడు స్థాపించిన పార్టీలో తామంతా ఉన్నందుకు గర్వపడుతున్నామని చెప్పారు. పేదలు, మధ్యతరగతి ప్రజలకు గుర్తింపు తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రామ్మూర్తి, నాయకులు అనిల్, హరికృష్ణ, రామ్మోహన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అజయ్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీకుమార్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

● వేదాయపాళెం సెంటర్లో టీడీపీ నేతలు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, రాజా నాయుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. పేదలకు అన్నదానం చేశారు. మండలంలోని సౌత్‌మోపూరులో ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు. ఏఎంసీ మాజీ డైరెక్టర్ రాపూరు చంద్ర శేఖర్, అన్నం దయకర్ గౌడ్, ప్రదీప్, పముజుల గోపాలయ్య పాల్గొన్నారు. కలివెలపాళెం లోనూ టీడీపీ అధికార ప్రతినిధి వెడిచర్ల వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

బాలయ్య సైన్యం నివాళి

నెల్లూరు (వైద్యం): దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చిరస్మరణీయుడని బాలయ్య సైన్యం జిల్లా అధ్యక్షుడు రవి అన్నారు. గురువారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా బెంగళూరులో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బెంగళూరు బాలయ్య సైన్యం నేత దినకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొమ్మి నేని రవి, మారుతీ నాయుడు, సత్యప్రసాద్, రమణారెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.



గుప్తా పార్క్ సెంటర్లో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు



వేదాయపాళెంలో అన్నదానం చేస్తున్న గిరిధర్‌రెడ్డి, రాజానాయుడు

22న విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాలి

నెల్లూరు (విద్య), జనవరి 18 : అయోధ్య రామమందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ఈ నెల 22వ తేదీన అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో గంగాభవానికి వినతిపత్రం అందచేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కేకే రాజగోపాలాచార్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను రెండు రోజులు పొడగించి 22వతేదీన పాఠశాలలు పునః ప్రారంభించాలని ఉత్తర్వులిచ్చిందన్నారు. దీని వల్ల 22వ తేదీ ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. అదేరోజున అయోధ్యలో ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా స్థానిక దేవాలయాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో 22వతేదీ కూడా సెలవు ప్రకటించి 23న పాఠశాలలు పునః ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారుడు టీ రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రస్తుతం పొడిగించిన సెలవులకు సంబంధించి ఇతర సెలవు దినాల్లో రెండు రోజులు పనిచేయాలని ఆదేశించడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఆర్థిక కార్యదర్శి సీహెచ్ మణి కందరాచారి, అదనపు ప్రధాన కార్యదర్శి పీజే రాజేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఎల్ వాసు తదితరులు పాల్గొన్నారు. కాగా, 22వ తేదీ సెలవు ప్రకటించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డీ వెంకటరాజు, తిరుమలయ్య ఓ ప్రకటనలో కోరారు.



డీఈవోకు వినతిపత్రం అందచేస్తున్న ఆపస్ నేతలు

బీజేపీ విన్నపం

నెల్లూరు(సాంస్కృతికం) : అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా 22వ తేదీ అన్ని ప్రభుత్వ శాఖలకు, విద్యా సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించా లని బీజేపీ నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన బీజేపీ నాయకులతో కలిసి డీఈవోకు వినతిపత్రం ఇచ్చారు. రాముని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో దేశ ప్రజలందరూ భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. దీనిని అందరూ తిలకించేలా కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ నేపథ్యంలో 22వ తేదీ రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలకు అర్ధరోజును కేంద్రం సెలవుగా ప్రకటించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సెలవు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఓటరు జాబితాలో లోపాలుంటే కోర్టుకెళ్తాం

● డీసీపీకి తేల్చి చెప్పిన టీడీపీ నేతలు

నెల్లూరు(సిటీ), జనవరి 18 : రానున్న సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం చేస్తున్న ఓటరు జాబితాలో లోపాలుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని మాజీ మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ స్పష్టం చేశారు. గురువారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కార్పొరేషన్ కార్యాలయంలో డీసీపీ (ఏఈఆర్వో) దేవికుమారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెతో టీడీపీ నాయకులు మాట్లాడారు. లోపరహితంగా ఓటరు జాబితాను తయారు చేయాలని కోరారు. అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరించినా, ఒక పార్టీకి మద్దతుగా నడుచుకున్నా ఇబ్బందిపడతారని తెలిపారు. సిటీ నియోజకవర్గంలో దొంగ ఓట్లు ఉన్నాయని ఆ వివరాలు అందచేస్తున్నామన్నారు. ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులకు అందిన దరఖాస్తులపై సమగ్రంగా దర్యాప్తు చేసి వాస్తవాలను గ్రహించిన తరువాతే తుది నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.



డీసీపీ దేవికుమారితో మాట్లాడుతున్న టీడీపీ నేతలు

డీపీఆర్వో రమేష్ సేవలు భేష్

● వీడ్కోలు సభలో డీడీ సదారావు

నెల్లూరు(హరనాథపురం), జనవరి 18 : డివిజనల్ పౌరసంబంధాశాఖాధికారిగా రమేష్ ఘనమైన సేవలు అందించారని సమాచార, పౌర సంబంధాల శాఖ డీడీ సదారావు కొనియాడారు. డివిజన్ పీఆర్వో నుంచి ప్రకాశం జిల్లా పౌరసంబంధాల శాఖాధికారిగా ఉద్యోగోన్నతి పొందిన రమేష్‌కు గురువారం డీపీఆర్వో కార్యాలయంలో వీడ్కోలు సభ జరిగింది. కార్యాలయ సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సదారావు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధి లాంటి సమాచార శాఖలో రమేష్ 32 ఏళ్ల వివిధ హోదాల్లో పనిచేశారన్నారు. సమర్థవంతంగా విధులు నిర్వహించారని, పాత్రికేయులను సమన్వయం చేసుకుంటూ అన్ని విధాల తోడ్పాటునందించారన్నారు. మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఈఐఈ కిషోర్, ఏపీఆర్వో రవీంద్రబాబు, సీనియర్ సహాయకులు ఖాదర్ మస్తాన్, సువర్ణ, ఏపీవీఎస్ ఫరీద్ మస్తాన్, పీఆర్వో వినోద్‌కుమార్, పబ్లిసిటీ అసిస్టెంట్ శివరాంప్రసాద్, గురుప్రసాద్, భవాని, శోభన్‌బాబు, చంద్రమోహన్, సాయినాథ్, కాలేషా, అరుణ్ పాల్గొన్నారు



రమేష్‌ను సన్మానిస్తున్న అధికారులు, సిబ్బంది

దయ, క్షమ గుణాలను చిన్నతనం నుంచే నేర్పించాలి

నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 18 : బాల్యం నుంచే క్షమ, దయ వంటి సద్గుణాలను నేర్పించాలని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నెల్లూరు ఇన్‌చార్జి టీకే ప్రసన్న తెలిపారు. గురువారం వేదాయపాళెంలోని బ్రహ్మకుమారీ విద్యాలయంలో బ్రహ్మాబాబా 55వ స్మృతి దినోత్సవం జరిగింది. ఆమె మాట్లాడుతూ ఆత్మ శాశ్వతమని, శరీరం అశాశ్వితమని తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా శాంతి, సహనాన్ని ప్రబోధించే జ్యోతిని వెలిగించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్, నిర్మల, సుమ, వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి పరామర్శ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), జనవరి 18: ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని జనసేన నాయకులు గురువారం ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గునుకుల కిషోర్, ప్రశాంత్‌గౌడ్, మస్తాన్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

చట్టీ షరీఫ్ ట్రస్ట్ అన్నదానం

నెల్లూరు (విద్య), జనవరి 18 : అజ్మీర్ షరీఫ్ హజ్రత్ ఖ్వాజా గరీబ్ నవాజ్ గంధమహోత్సవం సందర్భంగా ఖ్వాజా గరీబ్ నవాజ్ చట్టీ షరీఫ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని జ్యోతినగర్ మసీదు వీధిలో గురువారం అన్నదానం చేశారు. ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ గరీబ్ నవాజ్ లంగర్ పేరుతో అన్నదానం చేశామని, మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.

రేపు లింబో చిత్రం ఆడియో రిలీజ్

నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 18 : పినాకినీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం టౌనుహాలులో లింబో చిత్రం ఆడియో రిలీజ్ జరుగుతుందని నిర్వాహకుడు కే మురళీమోహన్‌రాజు తెలిపారు. గురువారం టౌన్‌హాలులో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆడియో విడుదల సందర్భంగా శాస్త్రీయ, వెస్ట్రన్ డాన్సు, పాటల పండుగ జరుగుతుందని తెలిపారు. సినీ అభిమానులు, కళాభిమానులు అందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీదరాల చెన్నయ్య, సినీ నటి రూప, మేకప్ మేన్ సుధాకర్‌రెడ్డి, లోకేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశ ప్రగతి : చింతా



మహిళతో మాట్లాడుతున్న చింతా మోహన్

తోటపల్లిగూడూరు, జనవరి 18 : కాంగ్రెస్ పార్టీతోనే దేశప్రగతి అని మాజీ ఎంపీ చింతా మోహన్ అన్నారు. మండలంలో గురువారం మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలి ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం తోటపల్లి గూడూరు మండలం నుంచి మద్దినేటి శరత్, జీ సునీల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని మాజీ ఎంపీ పార్టీలోకి స్వాగతించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దె కిషోర్, సర్వేపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి పూల చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటరీ పార్టీ ప్రతినిధి వంట శ్రీనివాసులురెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం

రాపూరు(డక్కిలి), జనవరి 18: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని చింతా మోహన్ అన్నారు. గురువారం రాపూరులో పర్యటించిన ఆయన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలంటూ ప్రచారం చేశారు. విలేఖర్లతో మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ 130 ఎమ్మెల్యే స్థానాలు దక్కించుకుంటుందని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో వంటా శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.




సూర్యుడినే సవాలు చేస్తూ.. తిరుపతి నగరంలో గురువారం సాయంత్రం గాలిపటం ఎగరేస్తున్న బాలుడు

ఇళ్ల లబ్ధిదారులకు వడ్డీ జమ

తిరుపతి(కలెక్టరేట్), జనవరి 18: ప్రభుత్వ గృహాల లబ్ధిదారులకు వడ్డీ జమ చేసినట్లు కలెక్టర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 20,301మంది లబ్ధిదారులు రూ.35వేల చొప్పున బ్యాంకు నుంచి తీసుకున్న రుణానికి వడ్డీ రీయింబర్స్‌మెంట్ కింద రూ.2,57,30,508జమ చేసినట్లు చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు నమూనా చెక్కును అందజేశారు. జిల్లా హౌసింగ్ అధికారి వెంకటేశ్వర్లు, డీఈ శ్రీనివాసరావు, మెప్మా పీడీ రాధమ్మ, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

దొంగ ఓట్లు వద్దు

కేంద్ర ఎన్నికల సంఘం కొరడా చేతికి తీసుకోవడంతో జిల్లా అధికార యంత్రాంగం వణికిపోతోంది. అధికారంలో ఉన్న నేతల మాటలకు తలొగ్గి చేసిన పనులు వెంటాడతాయని గిరీషా సస్పెన్షన్ పాఠం చెబుతోందని వ్యాఖ్యానిస్తున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగున్నర ఏళ్లుగా అధికార యంత్రాంగం, పోలీసులు పూర్తిగా స్వతంత్రతను కోల్పోయి వ్యవహరించారు. వైసీపీ నాయకులు చెప్పిందల్లా చేశారు. కేసులు పెట్టారు. అరెస్టులు చేశారు. అధికారంలో ఉన్నవారు తమను కాపాడతారనే నమ్మకంతోనే ఇందుకు తెగించారు. అయితే నేతలు చేసిన పాపం, తమకు శాపంగా మారుతోందని ఇప్పుడు భయపడుతున్నారు. మూడు నెలల్లో జరగనున్న ఎన్నికలను తలచుకుని గడగడ వణికిపోతున్నారు.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి



ఇంతకాలం జరిగిందేమిటంటే...

జిల్లాలో 2020 నుంచీ 2021 దాకా స్థానిక సంస్థల ఎన్నికలు వరుసగా జరిగాయి. ఆ ఎన్నికలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో జరుగుతాయి. రాష్ట్ర ఎన్నికల అధికారి వున్నప్పటికీ కేంద్ర ఎన్నికల సంఘం తరహా అధికారం, నియంత్రణ వారికి వుండవు. దీంతో అధికార పార్టీ నేతలు చెప్పినట్టల్లా జిల్లా అధికారులు తలాడించారు. వారు చెప్పినట్టు కింది స్థాయి అధికారులు, ఉద్యోగులు పని చేశారు. దీంతో అధికార పార్టీ నేతలు రెచ్చిపోయి ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ప్రత్యర్థి పార్టీల నుంచీ అసలు పోటీ లేకుండా చేసుకోవడానికి నామినేషన్లు వేయనీయకుండా అడ్డుపడడం, దాఖలు చేసినా వారి పేరిట ఫోర్జరీ సంతకాలు చేసి నామినేషన్లు ఉపసంహరించడం, వీలు కానిచోట్ల కారణాలు కూడా చూపకుండానే అధికారులతో వాటిని తిరస్కరింపజేయడం వంటి చర్యలకు పాల్పడ్డారు.ఆ క్రమంలో దౌర్జన్యాలు, దాడులూ అనేకం జరిగాయి.ఎన్నికల్లో సహకరించిన అధికారులు, ఉద్యోగులపై చర్యలు లేకపోవడంతో అధికార,ఉద్యోగ వర్గాల్లో భయం అన్నది లేకుండా పోయింది. ఓ దశలో రాష్ట్ర ఎన్నికల అధికారి అప్పటి ఉమ్మడి చిత్తూరు కలెక్టర్ భరత్ గుప్తా, తిరుపతి అర్బన్ ఎస్పీ రమేష్‌రెడ్డి, శ్రీకాళహస్తి, పలమనేరు, పుంగనూరు పోలీసు అధికారులను బదిలీ చేసినా అమలు కాలేదు. అది చూసి అధికారులు, ఉద్యోగుల్లో ఏ మూలో వున్న భయం కూడా పోయింది.

ఓటర్ల జాబితా తయారీలో అవకతవకలు

ఈ ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గతేడాది నుంచీ ఓటర్ల జాబితా సవరణలు చేపట్టిన సంగతి తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికల అనుభవంతో సార్వత్రిక ఎన్నికల ఓటర్ల జాబితా తయారీలో కూడా అధికారులు, ఉద్యోగులు వైసీపీ నేతల ఒత్తిళ్ళకు తలొగ్గారు. మృతులు, వలస వెళ్ళిన వారి ఓట్లు తొలగించకపోవడం, ఇతర ప్రాంతాల వారి పేర్లు జాబితాలో నమోదు చేయడం, జీరో డోర్ నెంబర్ల పేరిట పెద్దసంఖ్యలో ఓటర్లు కొనసాగుతుండడం, ఒకే డోర్ నెంబరులో పదిమంది కంటే మించి ఓటర్లు వుండడం వంటివి సంభవించాయి. టీడీపీ సానుభూతిపరుల ఓట్ల తొలగింపు కోసం వైసీపీ నేతలు కొత్త తరహా దందాకు పాల్పడ్డారు. వారి పేర్ల తొలగింపుకు వారి పేరిటే బోగస్ దరఖాస్తులు చేయించారు. టీడీపీ బీఎల్ఏలు అందజేసిన అభ్యంతరాలను పరిశీలించడం గానీ, వాటిపై చర్యలు తీసుకోవడం గానీ జరగలేదు. జిల్లాస్థాయి నుంచీ బూత్ స్థాయి వరకూ అధికారులు, ఉద్యోగులు అధికార పార్టీ నేతల ఒత్తిళ్ళతో వారు చెప్పినట్టల్లా చేశారు. ముఖ్యంగా చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి తదితర నియోజకవర్గాల్లో ఇవి పెద్దఎత్తున జరిగాయి.

దేవుడా..దేవుడా..!

ఓటర్ల జాబితా తయారీలో తప్పిదాలపై టీడీపీ నేతలు కేంద్ర ఎన్నికల సంఘానికి పెద్దఎత్తున ఫిర్యాదులు చేశారు. ప్రాథమిక పరిశీలనలో అవకతవకలు జరిగాయని గుర్తించిన ఈసీ లోతుగా పర్యవేక్షిస్తోంది. గత రెండు సమీక్షల్లో జిల్లా అధికారులకు హెచ్చరికలు చేసింది. ముఖ్యంగా చంద్రగిరి, తిరుపతి సెగ్మెంట్లపై ప్రత్యేక దృష్టి సారించింది. చంద్రగిరికి సంబంధించి అందిన క్లెయిమ్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించలేదని గుర్తించి తిరుపతి రూరల్ మండలంలో 24మంది బీఎల్వోలకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ఆ క్రమంలోనే 2021 మార్చి, ఏప్రిల్‌లో జరిగిన తిరుపతి ఉప ఎన్నికల నాటి తప్పిదాలను తవ్వి తీసింది. వాటికి బాధ్యులైన వారిపై చర్యలకు దిగింది. ఏకంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషాను సస్పెండ్ చేసింది. ఈ పరిణామంతో అధికార, ఉద్యోగ వర్గాల్లో అలజడి రేగింది. ఐఏఎస్ అధికారిపైనే చర్యలు తీసుకున్నపుడు తమ పరిస్థితి ఏమిటన్న ప్రశ్న వారిలో తలెత్తుతోంది. ఇదివరకూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏమి చేసినా అది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలో జరుగుతాయి కనుక తమకు ఇబ్బంది కలగలేదని, అదే ఇపుడు కేంద్ర ఎన్నికల సంఘం పరిధిలో వున్నందున ఈసీ చర్యలు తీసుకుంటే తమను కాపాడేదెవరన్న భయం వారిని వెంటాడుతోంది. ముఖ్యంగా అధికార పార్టీ నేతలకు సహకరించిన పలువురు బీఎల్వోలు, వీఆర్వోలు, డీటీలు, తహసీల్దార్లు ఇపుడు ఆందోళన చెందుతున్నారు. తుది ఓటర్ల జాబితా విడుదలయ్యాక అందులో తప్పిదాలను గుర్తిస్తే మాత్రం దానికి బాధ్యులైన వారు ఈసీ చర్యలకు గురికాక తప్పని పరిస్థితులు నెలకొంటున్నాయి. దీంతో అధికార పార్టీ నేతల ఒత్తిళ్ళు ఓవైపు, ఈసీ భయం మరోవైపు వెన్నాడుతుండడంతో జిల్లాలో అధికార యంత్రాంగం పరిస్థితి అడకత్తెరలో చిక్కుకున్న చందంగా మారుతోంది. పోలీసు అధికారులు అయితే బరితెగించి మరీ చాలా చోట్ల ప్రవర్తించారు. వీరంతా కూడా ఆందోళనలో ఉన్నట్టు తెలుస్తోంది.

● ఐఏఎస్ అధికారి సస్పెన్షన్‌తో వణికిపోతున్న అధికార యంత్రాంగం ● పాపం నేతలది.. శాపం అధికారులకా అని ఆందోళన

టీడీపీ సభకు భారీ ఏర్పాట్లు

వెంకటగిరి/తిరుపతి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): వెంకటగిరిలో రా కదలిరా... పేరిట శుక్రవారం టీడీపీ నిర్వహిస్తున్న భారీ బహిరంగసభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ శ్రేణులను, ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు.ఆయనకు స్వాగతం పలుకుతూ విశ్వోదయ క్రీడా ప్రాంగణం నుంచి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. శుక్రవారం ఉదయం 9 గంటలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచీ హెలికాప్టర్‌లో బయల్దేరే చంద్రబాబు 10.30 గంటలకు వెంకటగిరి బస్టాండు ఎదురుగా వున్న విశ్వోదయా గ్రౌండ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచీ రోడ్డు మార్గాన 10.45 గంటలకు ఎస్ఆర్ఎల్ కన్వెన్షన్ పక్కన ఏర్పాటు చేసిన సభాస్థలికి చేరుకుంటారు. సభలో మధ్యాహ్నం 12.15 గంటల వరకూ పాల్గొంటారు.కాగా వెంకటగిరి సభకు 1.20 లక్షల మంది జనాన్ని సమీకరించాలని పార్టీ నేతలు లక్ష్యంగా పెట్టుకున్నారు. వాస్తవానికి ఈనెల 9వ తేదీననే వెంకటగిరిలో చంద్రబాబు సభ నిర్వహించాల్సి వుండగా కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు అదే తేదీన విజయవాడకు రావడంతో వాయిదా పడింది.హఠాత్తుగా పర్యటన వాయిదా పడడంతో టీడీపీ శ్రేణులు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. అయితే ఎక్కువ వ్యవధి తీసుకోకుండా అధినేత పర్యటన పది రోజుల్లోనే ఖరారుకావడంతో రెట్టించిన ఉత్సాహంతో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ,టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు వెంపటి మాధవ నాయుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండేపి గంగాప్రసాద్, పెంచలకోన దేవస్థాన మాజీ చైర్మన్ తానంకి నానాజీ తదితరుల ఆధ్వర్యంలో పార్టీ నేతలు తిరిగి ఏర్పాట్లకు దిగారు. ఇతర జిల్లాలకు దీటుగా వెంకటగిరి సభకు జనసమీకరణ జరపాలని జిల్లా పార్టీ నేతలు నిర్ణయించారు. అందులో భాగంగా తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచీ భారీగా జనాన్ని సమీకరించాలని నిశ్చయించారు. వెంకటగిరి సెగ్మెంట్ నుంచీ గరిష్ఠంగా 40 వేల నుంచీ 50 వేలమందిని సభకు తరలించాలని, మిగిలిన సెగ్మెంట్ల నుంచీ 15 వేలమంది చొప్పున తీసుకురావాలని లక్ష్యం నిర్దేశించుకున్నారు.రెండు మూడు రోజులుగా నేతలు ఆ పనిలో బిజీగా వున్నారు.ఎన్నికల వేళ పార్టీ ప్రతిష్ఠతో పాటు పార్టీలోనూ, స్థానికంగానూ తమ ఉనికి, గుర్తింపుల కోసం నాయకులు కూడా వ్యక్తిగత ప్రతిష్ఠగా తీసుకుని ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాల వారీగా వాహనాలు సమకూర్చి పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులను తరలించే పనిలో పడ్డారు.కాగా చంద్రబాబు సభకు హాజరయ్యే పార్టీ శ్రేణులు, ప్రజలు శుక్రవారం ఉదయం 9 గంటలకే వెంకటగిరి పట్టణం చేరుకోవాలని తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు.



చంద్రబాబు సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

సంజీవయ్యకు టిక్కెట్ ఇస్తే సహకరించం

● వైసీపీ అధిష్ఠానానికి అసమ్మతివర్గం స్పష్టీకరణ ● ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా మళ్లీ ఆత్మీయ సమావేశం

దొరవారిసత్రం, జనవరి 18 : సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు వచ్చే ఎన్నికల్లోనూ టికెట్ ఇస్తే సహకరించబోమని సూళ్లూరుపేట నియోజకవర్గంలోని వైసీపీ అసమ్మతివర్గం నాయకులు ప్రకటించారు. గురువారం ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా అసమ్మతి వర్గం మరోసారి దొరవారిసత్రం మండలం వెదురుపట్టు సమీపంలోని కళత్తూరు రామమోహన్‌రెడ్డి మామిడితోటలో సమావేశమైంది. నియోజకవర్గంలోని ఆరు మండలాలు, రెండు మున్సిపాలిటీల నుంచి సుమారు 1000 మంది వరకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. 'జగన్ ముద్దు ... సంజీవయ్య వద్దు' అంటూ నినాదాలు చేశారు. అలాగే 'నిన్ను నమ్మం సంజీవయ్య' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.



నిన్ను నమ్మం సంజీవయ్య అంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తున్న వైసీపీ శ్రేణులు



సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ ముఖ్య నాయకులు

ఆయనొక్కడికే ఎందుకు?

జగన్ పాలనలో ఎమ్మెల్యే సంజీవయ్య రూ.వందల కోట్ల ప్రజాధనం లూటీ చేశారని వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కట్టా సుధాకరరెడ్డి ఈ సమావేశంలో ఆరోపించారు. సొంత పార్టీ క్యాడర్‌పై ఆయన కేసులు పెట్టి వేధించారని రఫీ ఆరోపించారు. ఇంతమంది సంజీవయ్యను వ్యతిరేకిస్తుంటే పెళ్ళకూరు సత్యనారాయణరెడ్డి మాత్రం సంజీవయ్యకు ఎందుకు మద్దతు ఇస్తున్నారో అర్థం కావడం లేదని ఈ సందర్భంగా నాయకులు విమర్శలు చేశారు.మెజార్టీ పార్టీ నాయకులు సూళ్లూరుపేటలో సంజీవయ్యను వ్యతిరేకిస్తున్నారన్న విషయం జగన్ గుర్తించాలని కోరారు. ఆయనకు రానున్న ఎన్నికల్లో టిక్కెట్ ఇస్తే ఖచ్చితంగా పార్టీకి సహకరించబోమని ముఖ్యనాయకులు ఈ సమావేశంలో తెలియజేశారు.

హాజరైన వైసీపీ నాయకులు వీరు

కళత్తూరు రామ్మోహన్‌రెడ్డి, కట్టా సుధాకర్‌రెడ్డి, సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, సూళ్లూరుపేట పట్టణ పార్టీ కన్వీనర్ కళత్తూరు శేఖర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పాండురంగయాదవ్, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ, నగరి నియోజవర్గ పరిశీలకుడిగా ఉన్న పెళ్ళకూరు మండల నాయకుడు చిందేపల్లి మధురెడ్డి హాజరైన వారిలో ముఖ్యులు. వీరితో పాటు కట్టా కమలాకర్‌రెడ్డి, కళత్తూరు జనార్దన రెడ్డి, ఓడూరు రమణారెడ్డి, పార్థసారథిరెడ్డి, రాజసులోచనమ్మ, తిరుపాల్, ముప్పాళ్ళ చంద్రారెడ్డి, చంద్రమౌళిరెడ్డి, ఇలుపూరు సుధాకర్, రామచంద్రయ్య, సూళ్లూరుపేట జడ్పీటీసీ సుప్రియ వంటి ముఖ్యనాయకులతో పాటు, ఎమ్మెల్యే స్వంత మండలం తడ నుంచి గండవరం సురేష్‌రెడ్డి, శేఖర్, చంద్ర, పరమశివం, పూడి శివ, మురగన్ తదితరులు హాజరైనవారిలో ఉన్నారు. పదిమంది సర్పంచ్‌లు, ఐదుగురు ఎంపీటీసీలు, చెంగాళమ్మ ఆలయ ట్రస్టుబోర్డు మాజీ సభ్యులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. తడ, సూళ్లూరుపేట, దొరవారిసత్రం, నాయుడుపేట, ఓజిలి మండలాల నుంచి ప్రధానంగా సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు సమావేశానికి వచ్చారు.

అనుకూల వర్గంతో ఎమ్మెల్యే సమాలోచనలు

తడ, జనవరి 18: సూళ్లూరుపేట ఎమ్మెల్యే సంజీవయ్య తన అనుకూల వర్గ నాయకులతో గురువారం పూడి వద్ద ఒక హోటల్‌లో సమాలోచనలు జరిపారు. ఆదివారం జరిగే సాధికారిత బస్సు యాత్ర గురించి ఎమ్మెల్యే మాట్లాడినా, అసమ్మతి వర్గం సమావేశం గురించే ఎక్కువగా చర్చ సాగినట్టు తెలిసింది. అసలు నాయకులు చేజారిపోకుండా ఉండేందుకే ఎమ్మెల్యే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారంటూ కొందరు గుసగుసలాడుకున్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ కొలవి రఘురెడ్డి, జడ్పీటీసీ ఇందుమతి, వైసీపీ మండల కన్వీనర్ ఆర్ముగం, నాయకులు సుందరరెడ్డి, నత్తం శ్రీను, కోదండం, జయకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ముగిసిన ఏటి పండుగ



స్వర్ణముఖినదిలో ఆటలాడుతున్న మహిళలు

నాయుడుపేట, జనవరి 18: స్వర్ణముఖినదిలో ఏటి పండుగ గురువారంతో అట్టహాసంగా ముగిసింది. కనుమ నుంచి జరిగే ఈ పండుగకు చివరి రోజున భారీగా జనం తరలివచ్చారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఆటపాటలతో సంతోషంగా గడిపారు. బుల్లితెర యాంకర్ కావ్య సందడి చేయగా, ఆర్కెస్ట్రా తదితర కార్యక్రమాలు అలరించాయి.

కులగణన సర్వేకు సచివాలయ సిబ్బంది: కమిషనర్

నాయుడుపేట, జనవరి 18: సమగ్ర కులగణన సర్వే ప్రక్రియకు సచివాలయ సిబ్బందిని నోడల్ అధికారులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. తన కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. నాయుడుపేట మున్సిపాలిటీలోని 25 వార్డుల్లో ప్రతి ఇంటికీ వెళ్లి సమగ్ర కులగణన ఈనెల 28వ తేదీ లోపు పూర్తిచేయడం జరుగుతుందని చెప్పారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

గూడూరు, జనవరి 18: ఏపరెడ్డి ప్రభుత్వ స్టేడియంలో బెస్ట్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విన్నర్స్‌గా నిలిచిన బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ జట్టుకు, రన్నర్స్‌గా నిలిచిన పోలీస్ జట్టుకు గురువారం బహుమతులను అందజేశారు. డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, ఆర్డీవో ఆదినారాయణ, సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐలు పవన్‌కుమార్, మనోజ్‌కుమార్, క్రీడాకారులు సాగర్‌రెడ్డి, రసూల్, మస్తాన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల్లో విజేత అల్లీపురం జట్టు

చిల్లకూరు, జనవరి 18: ఏరూరులో రామసీతా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాయతీ స్థాయి పోటీల్లో అల్లీపురం జట్టు విజేతగా, రన్నర్స్‌గా ఏరూరుపుట్టయ్య జట్టు నిలిచాయి. విజేత జట్టుకు రూ.10వేలను, రన్నర్స్ జట్టుకు రూ.5వేలను, మూడోస్థానంలో నిలిచిన కావిలిపాళెం జట్టుకు రూ.3వేల నగదు బహుమతులను ట్రస్ట్ ఫౌండర్ చేవూరు నాగరాజు అందజేశారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

కోట, జనవరి 18: కోట పట్టణంలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని టీడీపీ ఎంపీటీసీలు షంషుద్దీన్, దారా సురేష్ కోరారు. ఈ మేరకు గురువారం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులుకు వినతిపత్రంఅందజేశారు. అన్నివార్డుల్లో దోమల బెడద ఎక్కువ ఉండటంతో వైరల్, డెంగ్యూ జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. టీడీపీ మైనార్టీ సెల్ నేత నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

గూడూరు

సూళ్లూరుపేట/వెంకటగిరి

స్కిల్ హబ్‌లో ఉచిత శిక్షణ

గూడూరు, జనవరి 18: ఐటీఐ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఉన్న స్కిల్‌హబ్‌లో ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు తెలిపారు. అసోసియేట్ ఎలక్ట్రీషియన్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తారన్నారు. వివరాలకు 94925 78238, 86398 35953, 94401 68907 నెంబర్లను సంప్రదించాలన్నారు.

గురునాథస్వామి గ్రామోత్సవం

చిల్లకూరు, జనవరి 18: తూర్పుకనుపూరు గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయం నుంచి ఏడాదిపండుగ సందర్భంగా గురువారం గురునాథస్వామి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు కర్పూర హారతులు పట్టారు.

'రా..కదలిరా' సభను విజయవంతం చేద్దాం: టీడీపీ

నాయుడుపేట, జనవరి 18: టీడీపీ అధినేత చంద్రబాబు శుక్రవారం వెంకటగిరిలో నిర్వహించనున్న 'రా.. కదలిరా' బహిరంగ సభను విజయవంతం చేద్దామని పార్టీ సీనియర్ నేత, ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగాప్రసాద్ పిలుపునిచ్చారు. సూళ్లూరుపేట ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యంతో కలిసి ఆయన స్వగృహంలో గురువారం టీడీపీ నేతలతో సమీక్షించారు. నియోజకవర్గ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే కుంభంపాటి విజయరామిరెడ్డి, పెంచలకోన దేవస్థాన ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ తానంకి నానాజి, ఏఎంసీ మాజీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి అశోక్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బొమ్మన శ్రీధర్, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు అవధానం సుధీర్, జిల్లా కార్యదర్శి దార్ల రాజేంద్ర, నానాబాల సుబ్బారావు, శ్రీరాం ప్రసాద్, షేక్ ఖలీల్, అకుతోట రమేష్, శంకర్‌యాదవ్, ప్రసాద్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

భారీగా జనం తరలిరావాలి



మాధవనాయుడు

డక్కిలి, జనవరి 18: వెంకటగిరిలో శుక్రవారం జరగనున్న చంద్రబాబు బహిరంగ సభకు జనం భారీగా తరలిరావాలని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు వెంపటి మాధవనాయుడు పిలుపునిచ్చారు. గురువారం డక్కిలిలో మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు సభలకు వస్తున్న జనాన్ని చూసి వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓడిపోవడం ఖాయమన్నారు. 2029 నాటికి వైసీపీ నామరూపాలు లేకుండా పోతుందని భావించిన ఆ పార్టీ నాయకులు.. టీడీపీ, కాంగ్రెస్‌వైపు చూస్తున్నారన్నారు. ఇక వెంకటగిరిలోనూ కురుగొండ్ల రామకృష్ణ విజయం సాధిస్తారన్న సంకేతాలు కనిపిస్తున్నాయని తెలిపారు. చంద్రబాబు సభకు జనసేన కార్యకర్తలు, అభిమానులు కూడా తరలిరావాలని కోరారు.



టీడీపీ నేతలతో సమీక్షిస్తున్న గంగాప్రసాద్

పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

గూడూరు, జనవరి 18: పేదల సంక్షేమమే ధ్యేయంగా టీడీపీని ఎన్టీఆర్ స్థాపించి, అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, నియోజకవర్గ పరిశీలకుడు పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి అన్నారు. గురువారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గమళ్లపాళెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. టీడీపీ కార్యాలయం వద్ద పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ఆశయాలను చంద్రబాబు ముందుకు తీసుకెళుతున్నారని చెప్పారు. శీలం కిరణ్‌కుమార్, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, పులిమి శ్రీనివాసులు, ఆరికట్ల మస్తాన్‌నాయుడు, వెంకటేశ్వర్లురాజు, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీం, మట్టం శ్రావణి తదితరులు పాల్గొన్నారు. అలాగే సొసైటీకాలనీ సెంటర్‌లో టీడీపీ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. నరసింహులు, వెంకటేశ్వర్లు, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట టౌన్: గడియారం సెంటర్ వద్ద



ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ఏఎంసీ మాజీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కామిరెడ్డి అశోక్‌రెడ్డి, నానాబాల సుబ్బారావు, రవి, పెసల కిషోర్‌బాబు, మైలారి రాజశేఖర్, డాక్టర్ శ్రీపతి బాబు, పసల గంగాప్రసాద్, దార్ల రాజేంద్ర, సుధీర్‌రెడ్డి, ప్రకాష్‌నాయుడు, జీవీఆర్ నాయుడు, మొండెం బాబు, సులేమాన్, చక్రపాణి, సుబ్రహ్మణ్యం, కందుకూరు కిషోర్ పాల్గొన్నారు.

వెంకటగిరి: ఎన్టీఆర్ కాలనీ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ టీడీపీ నాయకులతో కలిసి గజమాల వేసి నివాళులర్పించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శులు జన్ని రమణయ్య, గంగోటి నాగేశ్వరావు, డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్, నాయకులు పులికొల్లు రాజేశ్వరావు, శ్రీరామదాసు గంగాధర్, కేవీకే ప్రసాద్ నాయుడు, కాపా శ్రీనివాసుల నాయులు, కొప్పారపు చెంగారావు, సీసీ నాయుడు, నరసింహులు, జనసేన నాయకులు



గూడూరు వెంకటేశ్వర్లు, తోటా కృష్ణయ్య పాల్గొన్నారు.

సూళ్లూరుపేట: టీడీపీ కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్



చిత్రపటం వద్ద నివాళులర్పించారు. బీసీ సెల్ నాయకుడు చిట్టేటి పెరుమాల్ సహకారంతో పేదలకు చీరలు పంపిణీ చేశారు. టీడీపీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆకుతోట రమేష్, ఏజీ కిషోర్, బండారు ఆంజనేయులు, గురుకల తిరుమల రావు, పర్వతరెడ్డి చంద్రారెడ్డి, బుజ్జిబాబు, ఏలింబేటి సతీష్, నూలేటి రమణయ్య, బండారు ఆంజనేయులు పాల్గొన్నారు.

చిల్లకూరు: దర్గా వద్ద టీడీపీ నాయకుడు తానంకి



నానాజీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిల్లకూరు పట్టాభిరామిరెడ్డి, ధనుంజయగౌడ్, రామచంద్రారెడ్డి, యనమల దినేష్, బెల్లంకొండ రాజేంద్ర, బెల్లంకొండ మల్లికార్జున్, శివకుమార్, మధు, సురేష్, వెంకటరమణయ్య, రాధయ్య శ్రీను, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఓజిలి: బస్టాండు వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. టీడీపీ మండల కన్వీనరు గుజ్జలపూడి విజయకుమార్‌నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకుడు,



వాడవాడలా ఎన్టీఆర్‌కు ఘన నివాళి

ఓవర్‌సీస్ రెసిడెంట్ ఇండియన్ కంకణాల రామ్మోహన్‌రావు, పాడి వెంకటసుబ్బయ్య, కంకణాల సత్యవరప్రసాద్‌రావు, శ్రీనివాసులరెడ్డి, మల్లికార్జున్‌రాజు, సతీష్ చంద్ర, పురుషోత్తంరాజు, సుబ్రహ్మణ్యంరాజు, శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, పాడి వెంకటస్వామి పాల్గొన్నారు.

చిట్టమూరు: టీడీపీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. టీడీపీ మండల కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

డక్కిలి: మండల కేంద్రంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. టీడీపీ మండల అధ్యక్షుడు పోలం రెడ్డి కోటేశ్వర రెడ్డి, మాజీ జడ్పీటీసీ



ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, చెలికం భాస్కర రెడ్డి, డక్కిలి చంద్రారెడ్డి, పెంచలరెడ్డి, ఆరికట్ల శ్రీరాములు, శివప్రసాద్, పోకూరు రమేష్, వెంకటాద్రి, పిల్లా శ్రీనివాసులు రెడ్డి, మునెయ్య, సునీల్, గోపాల్, గరిటి చెంచయ్య, చిరంజీవి, కుమార్ యాదవ్, రాంబాబు, అయ్యపరెడ్డి, రమణ పాల్గొన్నారు.

తడ: బజారుకూడలిలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మన శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు బొమ్మన పళణి, దేశప్పన్, భాస్కర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లకూరు: కొత్తూరు టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ముందుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో నియోజకవర్గ అబ్జర్వర్ సురేష్‌రాజ, నాయకులు వట్టికుండల శేఖర్‌నాయుడు, దామెర





గూడూరులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళి అర్పించిన టీడీపీ నాయకులు

ప్రసాద్‌నాయుడు, అక్కరపల్లి గోపాల్‌రెడ్డి, కేవీ నాయుడు, నూతలపాటి ప్రసాద్‌నాయుడు, వేలూరు హరినాయుడు, వెంపళ్ల వెంకటేశ్వర్లు, వేణంబాక మునిరామయ్య, మోహన్‌నాయుడు, ఉదయ్‌నాయుడు, నరేంద్రనాయుడు, కానూరు ప్రసాద్‌రాజు, రమణయ్య, శ్రీనివాస్, పరుశురాం, ఆరూరు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

వాకాడు: అశోక్ పిల్లర్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి



పూలమాల వేసి నివాళులర్పించారు. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి దోశకాయల కృష్ణమూర్తి, కుంచం దయాకర్, తుమ్మల మోహన్‌నాయుడు, వేణునాయుడు, గోవిందయ్య, గోపీనాయుడు, రమణయ్య, కోటా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బాలాయపల్లి: టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్ర



పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. టీడీపీ మండల అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గుర్రప్పనాయుడు, రాయి సత్యంనాయుడు, కొర్రపాటి రామచంద్రనాయుడు,దాసరి ప్రభాకర్‌నాయుడు, తాళ్లూరు ప్రసాద్‌నాయుడు, చిత్తూరు ఈశ్వరయ్య, చంద్రమౌళి, జడపల్లి కోటేశ్వరావు, వయ్యావూరు పెంచలయ్య, మారెళ్ల వెంకటాద్రి, పులకంటి మురళి, వెంకటకృష్ణారెడ్డి, బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మొండివైఖరిని మానుకోవాలి

- కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

గూడూరు, జనవరి 18: అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న మొండివైఖరిని మానుకోవాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. గ్రామసేవకుల భవనం వద్ద అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె గురువారంతో 38వ రోజుకు చేరుకుంది. నాయకులు మాట్లాడుతూ.. సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. శివకుమార్, బీవీ రమణయ్య, సురేష్, ప్రసాద్, చంద్రయ్య, ఇంద్రావతి, ప్రభావతి, మునికుమారి, లక్ష్మి, పెంచలమ్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ ఆడుతూ..



నాయుడుపేట టౌన్: సమ్మెలో భాగంగా గురువారం అంగన్వాడీలు నాయుడుపేటలో కబడ్డీ ఆడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి శివకవి ముకుంద, అంగన్వాడీల సంఘ నాయకురాలు శ్యామలమ్మ, సంధ్య, నాగమ్మ, కళావతి, రూప, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట: ప్రభుత్వ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని డిమాండ్లను అంగీకరించే వరకు అంగన్వాడీల సమ్మె కొనసాగుతుందని సీఐటీయూ నాయకుడు లక్ష్మయ్య అన్నారు. హోలిక్రాస్ కూడలి శిబిరం నుంచి సీడీపీవో కార్యాలయానికి అంగన్వాడీలు చేరుకుని నిరసన తెలిపారు. సీఐటీయూ నేతలు పద్మనాభయ్య, అల్లెయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు హైమావతి పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆర్థిక సాయం



వెంకటగిరి: బంగారుపేట వద్ద ఉన్న ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ యూనియన్ల ఆధ్వర్యంలో అంగన్వాడీల రిలే దీక్షలు కొనసాగాయి. వీరికి గురువారం యూటీఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీలకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. యూటీఎఫ్ నాయకులు కుమారస్వామి, ఉదయకుమార్, ఆదినారాయణ, సీఐటీయూ నాయకులు వడ్డిపల్లి చెంగయ్య, స్వరూపారాణి, సుబాషిణి, మంజుల, ఐఎఫ్‌టీయూ నాయకులు మమ్ములాబేగం, లక్ష్మీప్రసన్న, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

కోట: న్యాయమైన డిమాండ్ల సాధనకోసం శాంతియుతంగా పోరాటం చేస్తుంటే షోకాజ్ నోటీసుల ద్వారా బెదిరిస్తే భయపడే ప్రసక్తే లేదని అంగన్వాడీలు తేల్చిచెప్పారు. కోటలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట గురువారం కోట, వాకాడు, చిట్టమూరు మండలాల అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ఆందోళన చేపట్టారు. విధుల్లోకి చేరాలంటూ ఈనెల 10వ తేదీన ఇచ్చిన షోకాజ్ నోటీసులకు జవాబు ఇస్తూ.. అందుకు సంబంధించిన పత్రాలను సీడీపీవో మునికుమారికి అందజేశారు. అంగన్వాడీల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బట్టా పద్మలీల, 423 మంది వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

పేదల గుండెల్లో ఎన్టీఆర్ : టీడీపీ



మద్దాలిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన పాశం, టీడీపీ నాయకులు

కోట, జనవరి 18: పేదల గుండెల్లో ఎన్టీఆర్‌ది చెరగని స్థానమని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. మద్దాలిలో గురువారం వేమసాని వెంకటరమణయ్యనాయుడు దాతృత్వంతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని గురువారం పాశం ఆవిష్కరించారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని విగ్రహానికి టీడీపీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు సర్వోత్తమరెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జలీల్ అహ్మద్, కోటేశ్వరరెడ్డి, చంద్రశేఖర్, మోహన్‌రెడ్డి, స్థానిక యువత నాయకులు పచ్చ సుమన్‌చౌదరి, చంద్రయ్యనాయుడు, సతీష్‌నాయుడు, రాజానాయుడు, నరేష్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా సంక్షేమమే ప్రధాని ధ్యేయం'



మహిళకు గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేస్తున్న కేంద్ర సహాయ మంత్రి దేవసింగ్ చౌహాన్

ఓజిలి, జనవరి 18: ప్రజా సంక్షేమమే ప్రధాని మోదీ ధ్యేయమని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి దేవసింగ్ చౌహాన్ అన్నారు. తిరుమలపూడిలో గురువారం జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. తిరుపతి పార్లమెంటు బాధ్యుడు దయాకర్‌రెడ్డి, మండల కన్వీనరు ఆరుముళ్ల ప్రసాద్, సర్పంచి ఏకసిరి గోపాలయ్య, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు ముమ్మడి సుబ్బారావు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి: చింతా మోహన్



వెంకటగిరిలో చింతామోహన్ ప్రచారం

వెంకటగిరి, జనవరి 18: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ అన్నారు. గురువారం వెంకటగిరికి విచ్చేసిన ఆయన పోలేరమ్మను దర్శించుకున్నారు. అక్కడి నుంచి ఆంజనేయ స్వామి గుడి వరకు ఇళ్లు, దుకాణాల్లో ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు.

బీజేపీపై టీడీపీ వైఖరి ఏంటనేది చంద్రబాబు వెల్లడించాలి

డక్కిలి: బీజేపీపై టీడీపీ వైఖరి ఏంటనేది మాజీ సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని చింతామోహన్ అన్నారు. గురువారం ఆయన డక్కిలిలో మీడియాతో మాట్లాడుతూ.. పేదలకు కూడు, గుడ్డ, గూడు కల్పించిన ఘనత ఇందిరాగాంధీకే దక్కుతుందన్నారు. వెంకటగిరి కాంగ్రెస్ ఇన్‌చార్జి పంటా శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులకు గురైన 108 వాహనాలు

- గాల్లో కలిసి పోతున్న ప్రాణాలు



గాయపడిన రమణయ్య

సూళ్లూరుపేట, జనవరి 18: చాలాచోట్ల 108 వాహనాలు మరమ్మతులకు గురై ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వం వీటిని పట్టించుకోక పోవడంతో బాధితుల ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయని జనం వాపోతున్నారు. బుధవారం రాత్రి అట్టకానితిప్ప వద్ద మోటారు సైకిల్‌పై వెళ్తున్న హరికృష్ణ (28) అదుపుతప్పి కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108 వాహనం కోసం ఫోన్ చేయగా.. మరమ్మతులకు గురై ఉందని చెప్పారు. పక్కనేఉన్న దొరవారిసత్రం, తడ మండలాలకు చెందిన 108 వాహనాల పరిస్థితీ ఇదే కావడంతో అందుబాటులో ఉన్న వాహనంలో శ్రీహరికోట ఆస్పత్రికి తీసుకెళ్లారు. తర్వాత మెరుగైన చికిత్స కోసం సూళ్లూరుపేటకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతిచెందాడు. గురువారం మధ్యాహ్నం సూళ్లూరుపేట బాపూజీవీధి గడియారం సెంటర్ సమీపంలో రెండు మోటారు సైకిళ్లు ఢీకొన్న ప్రమాదంలో దొరవారిసత్రం మండలం ఏకొల్లుకు చెందిన రమణయ్యకు తీవ్రగాయాలై అపస్మారకస్థితిలోకి వెళ్లారు. స్థానికులు 108 కోసం ప్రయత్నించగా మరమ్మతులకు గురై ఉందని సిబ్బంది సమాధానం చెప్పారు. దాంతో బాధితుడిని మోటారు సైకిల్‌పై సమీపంలో ఉన్న ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. బలమైన గాయాలు తగలపోవడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ఇకనైనా 108 వాహనాలను అందుబాటులో ఉంచాలని జనం కోరుతున్నారు.